TIGHT BINDING BOOK

# THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY
OU_204052
UNIVERSAL LIBRARY

# FOREWORD.

I have great pleasure in recording the services of brother N. Ramamurti, Editor Andhravani, Vizagapatam, who took unsparing pains for rendering my Bengali work, "Ramadoss Swami" into simple and readable Telugu. I held personal enquiries with almost all the press proprietors at Vizagapatam as to whether they would undertake to print it in Telugu. They kept on promising for months till, at last, I pitched upon Mr. Ramamurti to undertake the thing in the midst of his crowded life. I have heard many a Telugu gentleman assuring me that the translation is simply excellent. That it should be rendered into almost all the important vernaculars so that the masses might know that heroes like Sivaji can be produced if only there are towering personalities like Ramadoss Swami, is the dream of my life. I request the Andhra public to have copies of the same and know how Ramadoss Swami's teachings have made Sivaji an Empire Builder at a time when our country was steeped in ignorance, illiteracy and servitude. I trust that I will not be disappointed in my expectations. I venture to make this appeal to the brothers and sisters of Andhra Desa for the merest reason that the sale proceeds of this Telugu work would be utilised for philanthropic and patriotic works and that the money thus realised would be managed by my collegues Sjts. Arun Chandra Guha B. A. and Mono Ranjan Gupta B. A. of Saraswati Library, 9 Ramanath Mazumdar Street, Calcutta.

Vizagapatam,<br>15th April, 1928.

Kiran Chandra Mukerji.

# పీఠిక.

నేను తెనుగున పుస్తకము వ్రాసితిననిన నామిత్రులకు ఆశ్చర్యము జనింపకమానదు. ఈగ్రంథమున లక్షణ వాఙ్మయమునుగాని, మృదుమధురమైన శైలినిగాని యపేక్షించువారికి ఆశాభంగము కలుగకపోదు. కేవలము భాషాపరిచయములేని నేను తెనుగుపుస్తకము వ్రాయుటగాంచి భాషాభిమానులు నన్ను దూషించినను శ్రీ సమర్థరామదాసస్వామి పవిత్రజీవితమును చదివినైన నాకు ప్రోత్సాహము కలిగింపక పోరని నానమ్మకము.

ఈ గ్రంథము మొట్టమొదట మహారాష్ట్రభాషలో వ్రాయబడెను. మహారాష్ట్ర భాషను కారాగృహములోనుండి యభ్యసించి ఈ పుస్తకమును బంగాళాభాషలోనికి తర్జుమాచేసి శ్రీయుత కిరణ్ చంద్ర ముఖర్జిగారు వంగీయుల శాశ్వత గౌరవమునకు పాత్రులగుచున్నారు. "రామదాసస్వామి" యిప్పుడు మూడవకూర్పు జెందెనను దానిని బట్టి యియ్యది వంగరాష్ట్రమున మంచి ప్రచారము కలిగియున్నదని వేరుగ వ్రాయ నక్కరలేదు. రామదాసస్వామి భారతవీరులలో నగ్రగణ్యుడై లోకవిఖ్యాతి వడసిన శివాజి మహారాజుని గురువు. శివాజి మహారాజునిగూర్చి అందరు నెరుగుదురు. కాని ఆ మహారాజుని గురువగు రామదాసస్వామి జీవితమంతగా నెరుగరు. సామాన్య జాగీరు దారుడగు శివాజి చక్రవర్తి పదవి నలంకరించుటకు మహాపురుషుడును, రాజకీయవేత్తయు నగు రామదాసస్వామియే కారణభూతుడు. అట్టి ఋషిసత్తముని జీవితాంశము దాస్య శృంఖలా బద్ధులగు భారతీయుల కెల్లరకును పఠనీయము. రామదాసస్వామి జీవితము నెరుంగక శి

వాజీ మహారాజుని నిర్మలజీవనము నామూలాగ్రముగ నెరుగ లేరు. ముమ్మందెట్టి కార్యక్రమము ననుసరించి భారతజాతి స్వాతంత్ర్యము పొందవలయునో సమర్థరామదాసుని పుణ్య చరిత్రమువలన తెలిసికొనగలరు.

తెనుగు గ్రంథము వ్రాయుటకు తగిన యోగ్యతలేదని ప్రప్రథమముననే మనవిచేసి కొంటిని. జీవితమెల్ల బ్రహ్మచర్యమున గడపుచు, నిరంతరము ప్రజాసేవ సలుపుచు సుమారు పదునైదు వత్సరములనుండి బ్రిటిషువారి కృపవలన కారాగృహమే గృహముగా జేసికొని అహర్నిశలు భారత స్వాతంత్ర్యమునకై తపమాచరించుచు ప్రభుత్వమువారు తమ జన్మభూమి యగు బంగాళమున నుండనీయని కారణమున ప్రస్తుతము విశాఖపట్టణమందు వసించుచున్న శ్రీయుత కిరన్‌చంద్ర ముఖర్జిగారి గ్రంథకర్తలగు హేతువున నేను దీని నాంధ్రీకరించితిని. కలకత్తా నగరమున చాలకాలముండుటచేత నాకు బంగాళాభాషయందు కొంత పరిచయముకలిగినది. ఈ పుస్తకమును తెనిగించుట, కు శ్రీ కిరన్ బాబుగారి యెడ గల భక్తి, స్నేహములే మూలకారణము. ఈ పవిత్ర దేశభక్తుని గ్రంథమనుమాట మరువక దీని నామూలాగ్రముగ చదివి ఆంధ్రజాతి తమజీవితమును తేజోవంతము సలుపుకొనుగాక. బంగాళమున ననేక గ్రంథరాజములున్నవి. సమర్థులగువారు వాని ననువదించుట వారి కర్తవ్యము.

ఈ గ్రంథ మచ్చగుచున్నప్పుడు శ్రమయని తలపక నే కోరినపుడెల్ల సహాయము చేసినందులకు నామిత్రులగు శ్రీయుత పురిపండా అప్పలస్వామిగారు వందనీయులు.

| | |
|---|---|
| ఆంధ్రవాణీకార్యాలయము,<br>విశాఖపట్టణము. | నిష్టల రామమూర్తి.<br>తే 16-4-1928 ది. |

శివాజీగురువైన

# శ్రీ సమర్థ రామదాసు.

## ప్రథమాధ్యాయము.

### వంశము, జననము.

శివాజి మహారాష్ట్రరాజ్యమున కధిపతియైయున్న కాలమును అనేకులనేకవిధముల వ్రాసియున్నారు. ఆమహారాజు రాజ్యస్థాపనమునకు పడినశ్రమలన్నియు మనదేశీయులెఱింగియున్నను, అతనికి గురువై, ఆతనిజీవితమునకాదర్శపురుషుడై, ఆకాలములోనివారికెల్ల దైవతుల్యుడై, సర్వసంగపరిత్యాగియైన మహాభక్తుడగు శ్రీరామదాసస్వామిని సంతోషపరచుటకై శివాజీమహారాజుచేసిన మహాప్రయత్నములగూర్చి అంతగా నెరుగరు. ప్రతిమహాభక్తునిశిష్యబృందమును తమ గురువుల శక్తిని వేయివిధముల కొనియాడి సామాన్య జనసంఘములో నమ్మకము కలిగించుట సహజము. కాని, చరిత్రకారులు, జ్ఞానుల శిష్యులుబలికినదంతయు నసహజమని భావించుటయు కలదు. మహాపురుషులు తమశక్తిని, ధర్మబలమును, వినియోగించి ప్రజాక్షేమమునకు పాటుబడినను వారు ఏకాంతములో అంతరాత్మనే సాక్షిగగైకొని తమతమకార్యములు నాచరించుకారణమున వారినిగూర్చి ప్రజానీకమునకంతగా తెలియ

దు. ఇంతియే కాక, వారు చేయు కార్యములను జనులకెన్నడును విస్పష్టముగ వ్యక్తపరుపరు. ఆ కారణమున మహాత్ముల జీవితాంశములన్నియు సంపూర్ణముగ రచించుట మివులకష్టము. రామదాసస్వాములవారి జీవితాంశములను సంగ్రహించి ఆ మహాపురుషుని ఉత్కృష్టజీవితమును జనులకు తెలుపుట నా ప్రయత్నము. వారి జీవితమునకు సంబంధించినదంతయు నాకు తెలియునని వచించుట కష్టమైనను, నేను సంపాదించినవాంశములనాధారముగ చేసికొని వారిజీవితమును ప్రజల కెరింగించుటకు ప్రయత్నించుచున్నాను.

పదునైదు పదునారు శతాబ్దములలో భారతదేశమందంతటను మతోద్ధరణప్రయత్నములు విగాఢముగ పెరిగినవి. నానారాష్ట్రములలో మతగురువులు హిందూమతప్రచారమును సలిపి ప్రజాసంఘములలో నుద్రేకము కలిగించిరి. మహారాష్ట్రరాజ్యములోసయితము కొందరు మత, సాంఘికప్రచారకులుద్భవించి యూకాలముననే హిందూమతోద్ధరణమునకై కంకణముగట్టుకొని యహర్నిశలును పాటుబడుట తటస్థించెను. ఆకాలపు మతప్రచారకులలో శ్రీరామదాస స్వాములవారొకరు.

పదవశతాబ్దము మొదలు పదునేడవశతాబ్దముదనుక తోసారువంశస్థులు సతారామండలములో "జాంబ" యను గ్రామమున నివసించుచుండెడివారు. రామదాసస్వాములవారు తో

సారువంశస్థులు. వీరికుటుంబస్థులీగ్రామమునకు పురోహితులు. వీరి పూర్వీకులందరును జనులకు కులగురువులుగ నుండెడివారని వాడుక. ఒక మిరాసీదారునిచే గౌరవింపబడు కారణమున దక్షిణబ్రాహ్మణులైన కృష్ణాజీపంతుగారు "హిస్రబ" యనెడు గ్రామమున స్థావరమేర్పరచికొనిరి. కృష్ణాజీపంతుగారి కుమారులైన దశరథపంతుగారు పూర్వార్జితవిత్తమును లక్ష్యముచేయక [illegible] నివాసమేర్పరచికొనిరి. శ్రీ సారువంశావళిలో రామదాసస్వామి తండ్రిగారైన సూర్యాజీపంతుగారు పంచమండవవారు. సూర్యాజీపంతుగారి ధర్మపత్ని రాణుభాయి. ఈ వంశస్థులందరును అవతారపురుషుడగు శ్రీరామచంద్రుని ప్రియ భక్తులు. సూర్యాజీపంతుగారును రామభక్తులలో నొక్కరై కుటుంబగౌరవమును నిలువబెట్టిరి. కులదైవమగు శ్రీరామమూర్తిని సూర్యాజీపంతుగారును, సహధర్మచారిణియగు రాణుబాయిగారు నతిశ్రద్ధాభక్తుల నారాధించుటచే నాదైవము ప్రత్యక్షమై ఆదంపతులకు మంత్రోపదేశమొనర్చెనని ప్రతీతి కలదు. ఆదంపతుల పవిత్రధర్మజీవనము ఇరుగుపొరుగువారిలో పెక్కువిధముల దైవభక్తిని, సుస్వభావమును పురికొల్పుచుండెను. వారాగ్రామస్థులకందరకు నాదర్శప్రాయులుగా నుండెడివారు. సూర్యాజీపంతుగారు, తన అర్ధాంగి పూర్వీకులు నడచుకొను మార్గములను, అభ్యాసములను, ఆచారములను అలవరచుకొని జీవనయాత్ర గడుపుచుండిరి. శ్రీరామచంద్రుడు తో

సారువంశస్థుల శ్రద్ధాభక్తులను కొనియాడి రామదాసస్వాములవారి రూపమున ఆకుటుంబములో జనన మొందెనను గాథ కలదు.

మహాత్ములందరును మహాభక్తులకును, తత్త్వవేత్తలకును, పురాణపురుషులకును సాధారణముగా జన్మింతురు. దుర్నీతిపరులగు, దుర్మార్గుల గర్భవాసమున మహాత్ములెన్నడును జన్మింపరు. రామదాసస్వాములవారిబోలు మహాభక్తుడు ఉదయించిన కుటుంబము ధర్మజీవనమునకును, పవిత్రతకును ప్రసిద్ధికెక్కినదని వేరుగా చెప్పనవసరములేదు. సూర్యాజీపంతుగారు శ్రీరాముని ప్రియశిష్యులగుటంజేసి, అవతారపురుషుడు వారల గర్భవాసమున జన్మించుటలో నాశ్చర్యమేమున్నది? సూర్యాజీపంతుగారు అందరివలెనే అవయవములను, రక్తనాళములతో కూడిన శరీరముకలవాడగుటంజేసి అవతారపురుషుడు వారలకు జన్మించునని దైవవాక్ప్రేరితంబైన నమ్మకము నితరులకు బోధ చేయజాలకుండెను. ప్రకృతియంతయు నీయవతారపురుషుని జననమున కెదురుజూచుచుండినట్లుండెను.

ఒక కవిపుంగవుడు పలికినట్లు, అనుదినమును ప్రాతఃకాలము మహాపురుషుల జననముకై యాశించుచుండును. వారల జననమునకుముందు అనేకమంది దూరదృష్టిగలవారు వారలరాకను మానసికముగా సందర్శించి వారల మహాశక్తిని

యనేకవిధముల ఘోషించుచుందురని వేలకొలది నిదర్శనములు కలవు. పదునారవశతాబ్దమందు మహారాష్ట్రఋషిసత్తములు అప్పటికి త్వరలో రానున్న హనుమానుని శక్తిసామర్థ్యములవిషయమై నానావిధముల బలుకుచుండుట తటస్థించెను. దక్కన్ప్రాంతమంతయు నీ సుముహూర్తమునకు ప్రశాంతదృష్టితో నెదురుచూచుచుండెను. సూర్యాజీపంతు సమకాలికులును, సుప్రసిద్ధులును అగు ఏకనాథస్వాములవారు "యిపోటన్" యను పేరుగల గ్రామములో నివసించి త్వరలో నొక అవతారపురుషుడుదయించునని మొట్టమొదట యూహించి, అద్దానివిషయమై తీవ్రముగా బలుకుచువచ్చెను. ఏకనాథస్వాములవారు రామబాయిగారల ప్రియసోదరులగు భానాజీగారి కుమారుడు. వారల గురువుగారైన జనార్ధనస్వాములవారి జన్మదినమున భానాజీగారు యిపోటన్ గ్రామమునకు వెళ్లుట యాచారము. పుణ్యక్షేత్రములను దర్శించుటయందా శక్తిగలవాడగుటంజేసి సూర్యాజీపంతుగారు భార్యాసమేతముగా యిపోటన్ గ్రామమునకు ప్రతిసంవత్సరము ప్రయాణమగుచుండెను. హనుమానుని అవతారము వారివంశములో నుదయించునని ఏకనాథస్వాములవారు యెరుంగుటవలన ఆమహాపురుషునిగూర్చి పరిపరివిధముల సూర్యాజీపంతుగారితో చెప్పుచుండెడివారు. దంపతులిద్దరును ఏకనాథస్వాములవారి మాటయందు యెడతెగని గౌరవముగలవారు కావున వారు చెప్పిన

దంతయును జరిగితీరునని భావించుచుండెడివారు. అందుచేత వారల వంశములో జనింపనున్న పుణ్యపురుషునిగూర్చి స్మరించు నప్పుడెల్లను వారల హృదయములు ఉత్సాహపూరితములై ఆనందమున నోలలాడుచుండును. ఈకాలములో దక్కనుప్రాంతములోనున్న సుప్రసిద్ధ చరిత్రకారులు పద్యములలోను, గద్యములలోను ఆ యవతారపురుషుని నామమును గానముచేయుట ప్రారంభమయ్యెను.

1608 వ సంవత్సరములో చైత్రశుద్ధ నవమినాడు సూర్యాజీపంతుగారు నిష్ఠాగరిష్ఠులై శ్రీరాముని జన్మదినమునకు సంబంధించినదంతయును తదేకధ్యానముతో చదువుచుండగా తమపుత్రుడగు రామదాసుని జననవార్త తెలియవచ్చెను. ఈ సుభవార్త వినినంతనే సూర్యాజీపంతుగారి సంతోషము వర్ణనాతీతమయ్యెను. శ్రీరామచంద్రుని జన్మదినమహోత్సవ సందర్భమున ఆమహాపురుషుని విగ్రహమును పుష్పమాలాలంకృతంజేసి పాదపూజసల్పుచున్న సమయమున ఆతడు తనప్రియసుతుని జననవార్తనువిని ఆనందభరితుడయ్యెను. సూర్యభగవానుడు శిరస్సుపైనుదయించియుండెను. క్రీస్తుశకమునకు పూర్వము పదునాల్గవశకాబ్దములో శ్రీరామచంద్రుడీమహాతరుణమున జన్మించియుండెను. రామదాసస్వామి బాల్యములో నారాయణయనెడు పేరుతో విరాజిల్లుచుండెను. ఇతడు దినదిన

ప్రవర్ధమానుడై, జనులహృదయముల నాకర్షించి "స్వామిరామదాసు" యను పేరును బడసెను. మరుచటిసంవత్సరము పంతుదంపతులు మామూలుప్రకారము "పాయిటనబ్" యను గ్రామమునకు తీర్థయాత్రార్థమై పయనమయిరి. ఏకనాథస్వాములవారు సూర్యాజీపంతుగారు భార్యబిడ్డలసమేతంబుగా ప్రయాణమయిరని వినినంతనే సంతోషాంగభరితులైరి. సూర్యాజీపంతుగారు ఏకనాథస్వాములవారి రాకను వినినంతనే పట్టరాని సంతోషముతో తమ ప్రియసుతునిచూపగా వారు ఆచిన్నిపాపను అవ్యాజానురాగముతో ముద్దిడి బుజ్జగించిరి. "సూర్యాజీపంతుగారు! మీరు తరించిరి. మీవంశస్థులందరును ధన్యులైరి. మీభక్తి వర్ణనాతీతము. మీ దైవభక్తిని యేభాషయును వర్ణింపజాలదు. మీ భక్తిసాంప్రదాయములను మెచ్చి పరమేశ్వరుడు మీగర్భమున సుతునిరూపమున యవతరించెను. మీసుతుడు ధర్మరాజ్యసంస్థాపకుడై ప్రపంచములో పాపమును నిర్మూలనముచేసి ధన్యుడగును. ఈమహాపురుషుడు మనలచే ప్రారంభింపబడిన తాత్వికబోధను సంపూర్ణముచేయును. మనలచే స్థాపింపబడిన తాత్వికప్రచారము జయ మొందుట కెట్టి యాటంకములున్నవని భయపడకుము.

## 2 వ అధ్యాయము.

### బాల్యము, దీక్షావ్రతము.

రామదాసుస్వాములవారు శైశవావస్థనుదాటి బాలుడయ్యెను. వారిముఖముపై ఆనందము సర్వదా తాండవమాడుచుండెను; విచారమనున దెట్టిదో వారెరుగరు. రెండుసంవత్సరముల ప్రాయమగుసరికి మృదుమధురభాషణముల మాట్లాడదొడగిరి. దినదినప్రవర్థమానుడై యాచిన్నిపాపడు బుద్ధివిశాలత్వమును, వివేకజ్ఞానమును బాల్యమందే చూపదొడగెను. అన్నికాలములయందున దీర్ఘాలోచనపరుడై యతడు ముందుముందు చూపనున్న అఖండజ్ఞానసంపత్తిని యనేకవిధముల జూపసాగెను. భూతపిశాచములున్నవని వారికి నమ్మిక మేమాత్రములేదు. తలిదండ్రులు చెప్పుచున్న పిచ్చికథలయందు అణుమాత్రమును విశ్వాసముంచెడివారు. బాల్యచేష్టలయందును, ఆటపాటలయందును నిమగ్నుడైయున్నప్పుడు ఇతరు లాటంకవరచినవారి మనస్సున కెంతయో కష్టముగానుండెడిది. చంచలత్వము, దూర్తస్వభావము బాల్యమందు పొడచూపెను. తోడిబాలురందరును వారిమాటను జవదాటక వారిని నాయకుడుగా భావించుచుండెడివారు. మిత్రులకు వారియందున్న భక్తి విశ్వాసములు నాడు హనుమంతుడు నాయకత్వములో నొసర్చిన

పనులన్నియు జనులకు జ్ఞప్తికి వచ్చుచుండెను. రామదాసస్వాములవారికి బాలురలోనున్న పలుకుబడినిచూచి పెద్దలందరును వీరు మారుతి యవతారమని బలుకసాగిరి. చుట్టునున్న బాలురహృదయములను నిష్కళంకమగు ప్రేమచే వశపరచుకొనినందులకు వారియాదేశములను వారు శిరసావహించుచుండిరి. ఈ బాలకసమూహములు యెత్తగుచెట్లనుండి గెంతుట, వడిగా పారుచున్న నదులలో నీదుట మొదలగుగాగల బాల్యచేష్టలలో నత్యంతమగు సంతోషమును చూపుచుండిరి. ప్రతి ఆటలోను రామదాసులవారు ప్రధానస్థానము నాక్రమించి పోటీపరీక్షలన్నిటిలోను శ్రేష్ఠుడగుట యాచారము. వారి క్రీడావినోదములను సందర్శించునప్పుడెల్లను తలిదండ్రులు సంతోషాంతరంగభరితులగుచుండినను యీబాలుని చపలత్వమునకు విచారగ్రస్తులుకూడ నగుచుండిరి. ఈ చపలస్వభావమును మాన్ప నుద్దేశించి వీనిబడికి విద్యాగంధమునకు వానిని తలిదండ్రులు బంపిరి. ఈ బాలుని వివేకసంపత్తికి ఉపాధ్యాయులు కడు విస్మయులై మిత్రుల ప్రేమించుచుండిరి. ఏడవయేట నుపనయముసల్పి సూర్యాజీపంతుగారు వేదపారాయణమునకు బ్రాహ్మణోత్తముని స్వాధీనముచేసిరి. కొన్నిదినములైనపిదప, 1615 వ సంవత్సరములో తండ్రిగారు కాలగతినొందిరి. క్రీడావినోదములుసల్పు కాలములోనయిత మీబాలుని దృఢస్వభావము వ్యక్తమగుచుండెను. అసంభవములగు కొన్ని సంఘటనము

లుగామారి వాని యద్భుతశక్తి గోచరమగుచుండెను. ఈ మహాశక్తిసంపత్తిని గన్పరచుటంజేసి, రామదాసు శాశ్వతముగా, సమర్థుడను బిరుదాంకితుడయ్యెను. దృఢసంకల్ప మనస్కుడై, స్వేచ్ఛ, ఆత్మవిశ్వాసము, ఆత్మనిర్భరత మొదలగు స్వభావసిద్ధ లక్షణము లితనియందు గానవగును. ఆ సద్గుణరాశి వానిని నాయకునిగా జేయుటయేగాక, వానితో సంపర్కముగలిగిన వారలకందరకును ఆదర్శప్రాయులగా జేసెను.

అసమానమైన తెలివిగలవాడు కావున త్వరలోనే సంస్కృతమునందు అద్భుతపాండిత్యమును సంపాదించి రామాయణము, మహాభారతము, వేదములు, ఇతిహాసములు మొదలగు మతసాంప్రదాయక గ్రంథములలో నాశ్చర్యము పొడమూపు జ్ఞానమును ప్రదర్శించెను. బాల్యుడైన రామదాసస్వాములవారు మతగ్రంథములలోనుండు గూఢార్థములను బోధచేయునప్పుడు చుట్టునున్నవారలు ఆశ్చర్యనిమగ్నులగుదురు. పవిత్ర గ్రంథములు చదువుకొలది వానిలోనుండు జ్ఞానబీజములాతని హృదయక్షేత్రమునందు లతయై, అంకురించి మనోహరములగు కోమలపుష్పములై వికసించెను.

తండ్రిగారి మరణానంతరమున బాలుడు, రామదాసు గృహకృత్యములను చక్కగజేయుటలో తండ్రిగారికి వెనుదీయకుండెను. తండ్రిగారి మరణమునకు తల్లిగారైన రాణుభా

యిగారు దుఃఖించునప్పు డతఁడామె ప్రక్కను సమీపించి పరిపరి విధముల నోదార్చును. ఆత్మజ్ఞానసంపత్తి నొందుటకుగా నీబాలుడు తాత్వికమార్గముల ననుసరించి సాధన మొదలిడెను. సంపూర్ణవిద్యను సంపాదించినంతమాత్రమున వాని మనస్సునకు శాంతి గలుగుటలేదు; గరపిన విద్యాసారము నాచరణరూపమున నుంప ప్రయత్నించెను.

తాత్వికసాధనలలో నుత్తీర్ణుడగుటకు దీక్షలో నారితేరుట అత్యావశ్యకము. తదేకధ్యానముతో శిక్షణతో కూడిన జీవనము నాశించెను. శ్రేష్ఠయనునాతడు వాని ప్రియమిత్రుడు; సాధకుడని పేరుబడసియున్నాడు. వానిని రామదాసులవారు గురువుగా భావింప మొదలిడిరి. కాని వానిమిత్రుడగు శ్రేష్ఠ వీని తనశిష్యబృందములో జేర్చుటకు వినడయ్యె. బాల్యప్రాయమగు హేతువున శిష్యుడుగా నుండతగడని వాని స్నేహితుడు సలహానిచ్చెను. తాత్వికజీవమునకు అత్యంత ఆతురతగా నుండుటంజేసి మిత్రులు చెప్పినదెంతమాత్రమును అతని ఆందోళనము నణపదయ్యె. తాము చేయనిశ్చయించుకొనుదానికి యాటంకపరచుట యెవరికిని సాధ్యముకాదు. చేరువనున్న దేవాలయమునకు బోయి కన్నీరొలుకుచుండగా శ్రీరాముని సన్నిధానమున ధ్యానములో నిమగ్నుడై ఆ దేవుని యాధిక్యమును గానముచేయుచు తనకోరికను చెల్లింపమని వేడుచుండును.

సూర్యుడు అస్తమించెను; రామదాసు శ్రీరామచంద్రుని సన్నిధానమున ధ్యానములో నిమగ్నుడై ఐహికవిషయములన్నియును మరచెను. తల్లిగారాతడు రాత్రియైనను ఇంటికి రానందున కడు ఆత్రుతతో వెదకమొదలిడిరి. ఆతనిజాడ లెచ్చటను కానబడవయ్యెను. చాలాకాలము ధ్యానములో పరవశుడగు హేతువున బాలుడగు రామదాసుగారు అలసి ఒళ్లు తెలియక దేవాలయములో నొకమూలను స్మృతితప్పి క్రిందపడిపోయిరి. శ్రీరామచంద్రుడు ఆతని నిష్కలంకభక్తిని మెచ్చి వానియెదుట ప్రత్యక్షమై పదమూడు బీజాక్షరములుగల మంత్రము నా బాలుని చెవిలో బలికెను. "శ్రీరామం, జయరామం, జయజయరామం" అనెడు మహామంత్రము బాలుని కుపదేశించెను. ఈమహామంత్రమును శ్రద్ధాభక్తులతో పారాయణచేసి జ్రిజాసేవకు అర్హతను సంపాదించి లోకకల్యాణమునకు శక్తివంచన లేకుండ పాటుబడుమని శ్రీరామచంద్రులవారు రామదాసస్వాములవారిని దీవించిరి. ఈ ఉపదేశమాతనిని ధైర్యవంతునిగాజేసి నూతనశక్తిని, ఆశను ఉదయింపజేసెను. వాని యిష్టదేవతయగు శ్రీరామచంద్రుని ఆదేశానుసారము అతడు పుణ్యనదియైన కృష్ణానదీతీరమున నిలచి తన సర్వశక్తులను వినియోగించి యోగసిద్ధుడై, పాప భూయిష్టమైన ప్రపంచకములో ధర్మబీజములునాటి జనులను తరింపజేయవలసియున్నది.

పెక్కుఘంటకాలమా బాలుడు యింటలేనందుకు తల్లి గారైన రాణుభాయిగారు అత్యంత వ్యాకులచిత్తులై, యేమిచేయుటకును తోచక పిల్లవాని రాకకై నిరీక్షించుచుండిరి. ఇరుగుపొరుగువారలున్నైతము వారున్నస్థలమును తెలిసికొనలేమని నిస్పృహజెందినపిమ్మట వాని ప్రియమిత్రుడు శ్రేష్టిగారు దేవాలయములోనికిబోయి రామదాసస్వాములవారితోసహా గృహమునుచేరి తల్లిగారిదగ్గర నిలిచెను. బంధువులు, స్నేహితులయనురాగము వేయినుడుంగులహెచ్చి, వానిదైవభక్తిని, సుగుణ సంపత్తిని, జ్ఞానోదయమును కొనియాడుచు ధర్మజీవనవ్యాప్తికై యెదురుజూచుచుండిరి. వారు పవిత్రజీవనమునకు చేయుచున్న మహాప్రయత్నములు బంధువుల, స్నేహితుల హృదయములు ఉత్సాహపూరితముగాజేసి మనశ్శాంతిని నెలకొల్పెను. ఇప్పటికి రామదాసస్వాములవారు శైశవావస్థనుదాటి యువకులైరి.

---

# మూడవ అధ్యాయము.

## వివాహము.

యువకుడుగా నున్నప్పుడు సంపాదించిన తపోబలము దినదినమునకు వృద్ధియై రామదాసుని జీవితములో నొక జ్యోతివలె వెలింగి స్థిరపడెను. ఐహికవాంఛలకును, భోగముల కును ఆతడాసింపడయ్యె. వివాహవిషయమై తల్లిగారుచేసిన సలహా నుల్లంఘింపడు. కోమలహృదయుడు గావున తల్లిగారి మాటను లక్ష్యము చేయనందులకు విచారింపమొదలిడెను. అందుచేత ఆతని మనోభారమునకు మేరలేదు. బ్రహ్మచర్యము నలుపకుండుటగాని, తల్లిగారిమనంబునకు దుఃఖము కలిగించుటగాని వానికెంతమాత్రమిష్టములేదు. భావగర్భితములైన భావప్రవాహముచేత మనస్సు కదలికజెందకున్న అంతర్గతమై యున్న శక్తిసామర్థ్యంబులు వికసింపనేరవు. వివాహసంబంధములైన విషయములు వానిని దీర్ఘాలోచనపరునిగాజేసి మేఘమండలమునుండి ప్రకాశమానముగా వికసించునట్లు వానిసర్వశక్తులు గోచరమయ్యెను. వివాహవిషయమై వానియనుమతిని సంపాదించుటకు బంధువులు, మిత్రులు సర్వవిధముల ప్రయత్నించుచుండిరి. ఈ ప్రసంగములతో వారు వానిమనస్సును పీడించి ఆగ్రహము వచ్చువరకు పట్టువిడువక బోధచేయుచుం

దురు. కోపోద్రేకముతో బంధువులనందరను విడచి పూరిబయ టనున్న విశాలమైన వృక్షమునెక్కి చేరువను ఇతరులు రాకుండ జేయుటకు చిన్న చిన్న రాళ్లను నలుదిశల జల్లుచుండును. ప్రతివారును రామదాసులవారు పిచ్చివాడుగా మారెనని భావించుటయేగాక, అట్లు పిలువనారంభించిరి. తరువాత దుఃఖావేశమున తాము కూర్చొనియున్న మహావృక్షము క్రిందనున్న బావిలోనికి ఆతడు చెంగున దుమికెను. భయకంపితులై చేరువనున్నవారిలో కొంతమంది పారిపోయిరి; మరికొందరు ప్రాణఘాతము వానికి కలుగకుండ జేయుటకు ప్రయత్నించిరిగాని విఫలమనోరథులైరి. మిత్రులగు శ్రేష్టగారు, తల్లి యీవార్తను వినినంతనే కడుదుఃఖితులై బావివద్దకు పరుగుపరుగునబోయిరి. శ్రేష్టగారు ఆమెను ధైర్యవంతురాలుగా జేయ యత్నించినను కార్యము లేకపోయెను. ఆతని ఆశలన్నియు నిరాశజెందినతరువాత ఆతడు బావిసామీప్యమునకు బోయి బిగ్గరగా నరచెను. 'రామదాసు బైటకువచ్చి నన్ను కలుసుకొనుము' యని శ్రేష్టగారు వానిని పిలచిరి. అందరికి నాశ్చర్యము పొడచూపుచుండగా, నీటిలోనుండి బైటకువచ్చి వారిమిత్రులైన శ్రేష్టగారిని కలుసుకొనెను. ఆతడు తన ప్రియమిత్రునిమాటను జవదాటడు. ఈ దుర్ఘటనమువలన లలాటముపైని దెబ్బతగిలి తరువాత మానిపోయినను దానిమచ్చ జీవితకాలములో రూపు మాయుటలేదు. ఈదుర్ఘటన తదనాంతరమున కొన్నిదినములవరకు

వివాహప్రసంగములు జరుగుటలేదు. త్వరలో గ్రామపురోహితుల ప్రోత్సాహముచేత తల్లిగారు వివాహప్రసంగములు దీర్ఘముగా సలిపి వానిని గృహస్థునిగా జేయుటకు సర్వవిధముల ప్రయత్నించెను. వానికి పెండ్లిచేయుటకుగాను ఆమె మరియొకసారి గాఢమైన ప్రయత్నములు చేసెను.

ఒకనాడు సుముహూర్తంబున కండ్లనుండి నీరు బొటబొట కారుచుండగా ఆమె కుమారునిదగ్గరకుచేరి "సామర్థా, నీ వివాహానంతరముననే నా దుఃఖమంతయును మాయమగున," ని మొరలిడెను. కాని ఆమెకు ఆతడు ప్రత్యుత్తరమియ్యనొల్లడు. ప్రేమపాశములచే బంధింపబడియుండు కారణమున, ఆమె వాని మనోభీష్టము నెరుంగుటకైనను ప్రయత్నము విడక అన్నికాలములలో వివాహప్రసంగములే వానిజ్ఞప్తికి తెచ్చుచుండును. ఒక శుభదినమున వానికి ఆమె వివాహము నిశ్చయము చేయబడినదని చెప్పి లలాటమున చందూరపుచుక్కను పెట్టుకొని పెండ్లికై నెదురుచూచుచుండమని శాశించెను. ఆకస్మికముగా దీనివిషయమై తెలిసికొనినందుకు వ్యాకులహృదయుడై ఆతడు నిశ్చేష్టుడై యేమియును బలుకక దీర్ఘాలోచనపరుడయ్యెను. తల్లిగారిమాటకు వ్యతిరేకముగా నడచుటకు యిష్టములేనందున, ఆమె యాజ్ఞానుసారము లలాటమున చందూరపుచుక్కను పెట్టుకొని ఆమె మనస్సునకు సంపూర్ణానం

దమును కలుగజేసెను. వివాహమాడుటకు రామదాసు నిశ్చ
యించినాడని భావించి సంతోషపూర్ణహృదయుడయ్యెను. ఆతడు
దృఢమనస్కుడని అందరు నెరుగుదురు; బంధువులు, మిత్రు
లు నానందింప మొదలిడిరి. కాని యిట్టిదైన శ్రేష్ఠగారికి
యీ ప్రశాంతమనస్సుయొక్క భావము బాగుగ తెలుసును.
వివాహ మహోత్సవమునకు నిశ్చయించిన రోజు వచ్చెను. బం
ధువులచే కన్యాగృహమునకు రామదాసు గొని తేబడెను. ఆత
డు పెండ్లికి వచ్చినవారల మధ్యను కూర్చుండెను. వివాహాంతరు
ణము ఆసన్నమయ్యెను. పురోహితులు మంత్రముల నుచ్చరిం
పసాగిరి. మంత్రములను వల్లించువారు "జాగ్రత్త జాగ్రత్త"
యను మాటను బిగ్గరగా బలికిరి. 'జాగ్రత్త' యను శబ్దము
ను వినినంతనే బెత్తముచే కొట్టబడినవానివలె ఆతని మనస్సు తట
తటమని కొట్టుకొనెను. తల్లిగారి ఆజ్ఞానుసారము చందురపు
చుక్కను బెట్టుకొనినంతమాత్రమున వివాహమాడుటకు యి
ష్టపడెనని చెప్పవలదు. వివాహమాడుటకు నిశ్చయింపనప్పుడు
పెండ్లిపీటపై కూర్చొనుట యెందులకు? 'జాగ్రత్త' యను
మాట శ్రీరామచంద్రుడు పురోహితునిద్వారా బలికెను. గను
క పెండ్లియాడుటకు ఆతడు యెంతమాత్రము నిష్టపడకూడదు.
సామాన్యులవలె జీవనయాత్ర గడుపుటకు అతడు యిష్టపడ
డు. ఆదర్శప్రాయుడుగా నుండుటకు, ఘనమైన కార్యములను
సలుపుటకు, అసాధ్యములని భావింపబడువానులను సాధింప ను

ద్దేశించును. గృహస్థుడైనచో, ఘనకార్యములను చేయుటకు సాధ్యముకాదని వానికి ఈ యుద్దేశము ఆతని మనస్సు నధిక ముగా పీడించుహేతువున, పెండ్లిపీటమీదనుండి దుమికి ఒక నిమిషకాలములో నదృశ్యుడయ్యెను. పెండ్లికి వచ్చినవారు నాలుగుదిశల వానికై వెదకి విఫలమనోరథులైనందుకు విచార హృదయముతో గృహోన్ముఖులయ్యిరి. తల్లిగారైన రాణుభా యిగారు కుమారుని తెలివిమాలినపనిగూర్చి విని, దుఃఖించి వాని వివాహమునకు అంతగా పట్టుదల వహించుట పొరపాట ని భావించి ముందుకు అద్దానివిషయమై తలంపరాదని దృఢ నిశ్చయముచేసుకొనెను. రామదాసుగా రదృశ్యులైనపిమ్మట పెండ్లికూతురును మరియొక యువకునకిచ్చి వివాహముచేయబ డెను. వానితల్లిగారిని యనేకులు ఓదార్పయత్నించినను కా ర్యము లేకపోయెను.

రామదాసుంగారితో సంబంధబాంధవ్యము గలవా రందరిని గ్రామపురోహితులు సంఘబహిష్కారము గావించి, వారల ఘనతను వెల్లడించిరి. 'సమర్థు' డు దృఢమనస్కుడు గావున వివాహపాశమునుండి విదళించుకొనెను. తల్లిగారి మా టను లక్ష్యముచేసెననెడు వాదమునకు వశుడవకుండ ఆతడు సంకల్పసిద్ధిని పొందెను.

వివాహమన్న ఆతనికి భయమెందులకు? గృహస్థుడ

గుటకు ఇంత అల్లరి ఆతడు జేసెను? ఇతరులకు బోధ చేయు టకుగాని, తనలో తాను తెలిసికొనుటకుగాని వారు వ్రాసిన వేదాంతగ్రంథములలో వివాహమును మానివేయుటకు తగిన కారణములను సూచింపవలసియున్నది. తాను సంకల్పసిద్ధుడై నపిమ్మట భవిష్యత్ అంతయు నొక దివ్యజ్యోతిచే ప్రకాశవంతము గావింపబడుచున్నట్లు ఆతనికి గోచరమయ్యెను. వాని జీవితములో నిది యొక ప్రధానమగుతూర్పు. యోగసిద్ధికై యత్నించుచున్నకాలములో ప్రాపంచికభోగములు వాని దృఢమనస్సున లొంగదీయ జాలకుండెను. సామాన్యుల జీవితముకంటె ఆదర్శప్రాయుని జీవనము అతి పవిత్రమైనది.

తత్త్వమార్గమును బోధచేయుచున్నప్పుడు వివాహము మంచిది కాదనిగాని, వివాహము చేసుకొనుచున్నవారు యోగ్యులు కారనిగాని ఎప్పుడు బలుకుటలేదు. నిశ్చయముగా వివాహసంస్థపై అత్యంతగౌరవము జూపుటయేగాక, వివాహమాడినవారలు ధర్మజీవన మెట్లు గడపగలరో పదేపదే బోధ చేయుచుండును. ప్రాపంచిక భోగములకు ఆతడు దూరుడైనను, లోక కల్యాణమునకై తన సర్వమును ధారపోయుటకు సంసిద్ధుడగును. స్వసుఖమునకును, స్వలాభమునకు ఎన్నడు నాశింపడు. పరమార్థమును బొందుట ఎట్లో ఆతడు వ్రాసిన 'దాసబోధ' యనెడు గ్రంథములో వ్యక్తీకరింపబడెను. అసా

ర్థకమైన ప్రయత్నములను జేయుచు, అనుదినమున అనేకులు నానా రోగములచే పీడింపబడి చచ్చుట విచారకరమగు సంగతి. ఇంకొక ముక్తిమార్గము సంపాదనయే జీవితముయొక్క పరమావధియనియు, అద్దానిని పొందుటకు మనుజులు సర్వసంగ పరిత్యాగులు గావలెననియు బోధచేయును. ధర్మస్థాపనమునకై మన ధనము, మానము, బంధువులను, మిత్రులను, సంఘమును త్యజింపవలసి యుండునని ఆతడు బోధచేయును. ఈ ధర్మసూత్రము నెరుగనివారు నిస్సారమైన జీవనయాత్ర జేసి నిరర్థకులయ్యెదరు. తల్లి గర్భవాసమున జన్మించి ఆమెకు కష్టము కలుగజేయుటతప్ప వేరు లాభము వారలనుండి ప్రపంచకము పొందజాలదు.

“సమర్థుడు” పరమార్థమును పొందుట కెట్టి దృఢ సంకల్పముతో పనిచేసెనో తెల్పుటకు ఇతరమైన నిదర్శనములు గలవు. పారమార్థిక చింతలేనివాడు జీవనయాత్ర నెట్లు గడపులో ఎరుంగడని వాని నమ్మకము. శాశ్వతసుఖము నాశించువారు దుఃఖముల కన్నిటిని మూలమగు బంధువుల మోహపాశమునుండి విడుదలయైనప్పుడే రామకృష్ణుల సేవ లభించునని వానిచే రచియింపబడిన ‘దాసబోధ’ యనెడు గ్రంథములో చెప్పబడెను. ఐహికచింత లుండవచ్చును; కాని వానికంటె ఎన్నియో రెట్లు ముఖ్యమైన యీశ్వరసేవను మరువ

రాదు. ఈశ్వరాన్వేషణము మనుజుల పరమ కర్తవ్యము.

ఆదర్శప్రాయమగు జీవనమును గడపవలెనన్న వివాహమును తలపెట్టరాదని యనేకుల అభిప్రాయము. ఇప్పటికిన్ని యువకులు "జాగ్రత్త" యను మంత్రమును జపించుచు గృహస్థాశ్రమమునకు గడంగెడు యాచారము కలదు. సమర్థరామదాసాఖ్యుడే యీశబ్దార్థమును స్పష్టముగా తెలిసికొనగలిగెను. ఆయన ప్రాపంచికసుఖలాభమును పొందవలెనని యెన్నడు తలంచలేదు; మానవ భాగ్యదశనిర్మాణమే ప్రధానమైన కర్తవ్యమని ఆతని అభిప్రాయము. దేశసేవచేయుచు ప్రజాక్షేమమునకు నిరంతరము పాటుబడుటలోనే అతడు పరమేశ్వరుని సందర్శలాభమును పొందగలిగెను. సామాన్యజనులు ఆదర్శప్రాయులు కాకుండిన, సంపూర్ణత్వము నొందుటకు వారలకు హక్కుకలదను సందేశము వారల కర్ణరంధ్రములలో బడనప్పుడు తాత్త్విక సాధనములన్నియును వ్యర్థమగును. పైనజెప్పిన ఆదర్శమును మనంబునందిడుకొని వివాహమండపమును సమర్థు విడచెను. పెండ్లినాశింపని జీవితప్రాధాన్యమును అతడు నెరుంగును. ఈ ఆదర్శమునే ముమ్మందుకు చేయనున్న కార్యము లన్నిటికిన్ని మూలాధారముగా నతడు జేసికొనెను. వివాహమాడుటలోనుండు కష్టములకు సమర్థుడెన్నడును భయపడుటలేదు. సంసారిక జీవనము నాతడాశించిన జీవయాత్ర

లోనుండు కష్టనష్టముల నెక్కుడు శాంతభావముతో భరించి యుండును. కాని తాను చేయదలంచుకొనిన ఘనకార్యముల కు వివాహ మాటంకమగునని యాతడు భావించును.

# చతుర్థ అధ్యాయము.

## సంసార వైరాగ్యము, గృహత్యాగము.

వివాహమండపము విడచినతరువాత గ్రామము బయట నున్న విశాలమైన వృక్షము మొదలులోనున్న గుహలో అన్నపానాదులు లేక మూడురోజులాతడు దాగియుండెను. కిశోరబాలకుడు సంసారమును విడచి పంచవటీ తీరమునకు తపస్సునకై బయలు దేరెను. నాశికదగ్గరకు వచ్చి శ్రీరామచంద్రుని పాదసేవ చేయ నారంభించెను. చాక్లీగ్రామమును చేరి యూరి బయటను కుటీరము నొకదానిని నిర్మాణముచేసి యేకాగ్రచిత్తముతో నాతడు ధ్యానమారంభించెను. ఆయన ఆరోజులలో గావించిన తపస్సు వర్ణనాతీతము. అనుదినమును బ్రహ్మముహూర్తమున లేచి పుణ్యానదియైన గోదావరిలో నడుమువరకు వచ్చు నీటిలో నిలువబడి సమర్థుడు ధ్యానించును. మధ్యాహ్నవేళ కాగానే ధ్యానమును చాలించి పల్లెగ్రామములయందు బడి మాధుకరము చేసి ఆతడు పొట్టపోషించుకొనుచుండును. మాధుకరమువలన లభించు అన్నమును శ్రీరామచంద్రునికి సమర్పించి, పూజానంతరమును ప్రసాదమును గ్రహించుచుండును. దినములో శేషించిన కాలమంతయును భజన సలుపుచు

చిదానంద మహానందములో నీదులాడుచుండును. సంధ్యాసమయ మాసన్నమైనపిదప తిరిగి కాలకృత్యముల నాచరించుకొని నిష్ఠాగరిష్ఠుడై ఆతడు ధ్యానమారంభించును. ఇదేరీతిని పంచవటీతీరమందు నిర్మించిన ఆశ్రమములో నాతడు కాలయాపనము గావించుచుండెను. పుణ్యానది యగు గోదావరిలో ధ్యానమగ్నుడై నిలువబడినప్పుడు చేపలు మొదలగు నీటిజంతువులు వాని శరీరము మృతకళేబరమని యూహించి రక్తమాంసాదులను బక్షించుచుండెను. అతనికి స్పృహ లేకుండుట వాని అచంచలభక్తిని వెల్లడి చేయుచున్నది. కఠోర తపస్సును పండ్రెండుసంవత్సరములు యేకాగ్రచిత్తముతో నిర్మల జీవలబ్ధికై సమర్థుడు చేసెను. వాని తపోబలము దినదినాభివృద్ధి గాంచుచుండిన కారణమున ప్రాపంచికేతరమగు భగవానుని సందర్శనానుభవములో నాతనికి ప్రవేశము హెచ్చుచుండెను. ఇంతవరకు గావించిన తపస్సును సార్థకము చేయుటకేమో యనునట్లు శ్రీరామచంద్రు డాతనికి ప్రత్యక్షమై జగత్కల్యాణమునకు జీవితమంతయును ధారపోయుమని సమర్థునికి శాసించెను. వివేకము, వైరాగ్యము కలవాడు కావున, "ఓ ప్రభువా! నేను సత్వవిహీనమైన మానవుడను. నావలన యీమహత్కార్యము జరుగనేరద" ని సమర్థుడు నుడివెను. మహారాష్ట్రములో ధర్మరాజ్య సంస్థాపనమును గావింపనున్నవాడు యీఘనకార్యమునుండి తప్పించుకొనుటకు భగవానుడు యిష్టపడునా!

తన మహాశక్తి వికాసమును తెలుసుకొని సిద్ధపురుషుడైన రామదాసు భగవంతుని కార్యమునకు ఆత్మనియోగమును చేయుటకు కృతసంకల్పుడయ్యెను. తన సాధనాశ్రమమునందు శ్రీరామచంద్రుని యొక్కయు, శ్రీ మహావిష్ణువు యొక్కయు విగ్రహములను స్థాపించి శ్రద్ధాగోస్వామియను బ్రహ్మచారి విగ్రహములపూజ కొరకు నియమించి యుద్ధనామమును స్మరణముచేయుచు దేశాటనముకొరకును, తీర్థయాత్రకొరకును ఆతడు బయలు వెడలెను.

భారతదేశ సన్యాసబృందము ప్రధానమైన నాల్గు తీర్థయాత్రలను సంపూర్ణముచేసిన తీర్థయాత్రాప్రవాసము సంపూర్ణమొందదు. దేశాటనమువలన అనుభవము సంపాదించుటయేగాక, పుణ్యము, నానాజనుల భావప్రపంచమును సందర్శించుట, వారితో చర్చలు సలుపుటమున్నగు లాభములు ప్రతివానికి చేకూరగలవు. ప్రాచీనకాలముననే కాక నవీనయుగములో కూడ సన్యాసులు తమతమ కష్టార్జితమైన ఆధ్యాత్మిక సంపదను మానవకళ్యాణముకొరకే ధర్మప్రచార మండలలో గావించుచుందురు. ఈ ప్రకారముగా సన్యాసులు తమ భావగర్భితమైన ప్రబోధనమును దేశదేశములలో వ్యాపించుటకలదు. వారు మోహాంధులైన నరనారీమణుల హృదయక్షేత్రమందు దివ్యజ్ఞానబీజములను వెదజల్లుచుందురు. సన్యాసులు భిక్షము చేసికొనుటకు విషయచింతలకు లోనైన సంసారులకు

కొన్ని నిమిషములైనను భగవన్నామామృతముప్రసాదించుచుందురు. కౌపీనధారుడై, రుద్రాక్షమాలను చేబూని, రామదాసు విశ్వేశ్వరుని సంకల్పసిద్ధిచే నీవిశాల ప్రపంచకమందు పర్యటనం సల్పుటకు బయలుదేరెను. వాని జీవితచారిత్రములో నొక నూతనాంకము ప్రారంభమైనది.

# ఐదవ అధ్యాయము.

## దేశాటనము, తీర్థయాత్ర.

రామదాసు స్వాములవారు సుఖమనుభవించుటకు వాంఛింపక ప్రాపంచిక సంఘటములచే నిరుత్సాహుడు కాకుండ దేశాటనమును ప్రారంభించి పుణ్యనదులలో స్నానమాచరించి, ఘోరమైన పర్వతశిఖరములను దాటి, గాఢమగు అడవులగుండ ప్రయాణముచేసి పుణ్యభూములను దర్శించి, చిట్టచివరకు జీవనమును పవిత్రవంతముగా జేయు వారణాసి జేరెను. ప్రయాణము చేయునప్పుడు ఇతరులిచ్చిన భోజనము అతడు పరిగ్రహించువాడు. కొన్ని సమయములయందు అదియును దొరకకుండెను. వాని ఆదేశముప్రకారము, గృహస్థులిచ్చిన భోజన పదార్థములను సంతోషముగా పుచ్చుకొనుటయే సన్యాసుల లక్షణము. భోజనసామగ్రి దొరకనప్పుడుసైతము సన్యాసి వ్యాకులహృదయుడెంతమాత్రము గాకూడదు. సామాన్యగృహస్థులు ముష్టిపై నాధారపడుటకు వీలుపడదు. సన్యాసి భిక్షము చేసికొని బ్రతుకుట వాని ప్రధానకర్మలలో నొకటి. సుప్రసిద్ధ సన్యాసికి భిక్షమాడుట మత సాంప్రదాయము. దేశాటనములో నలసి కష్ట ప్రయాసముతో వారణాసి పుణ్యభూమిని చేరెను. రామదాసులవారు ఆ మహానగరమును చేరునప్పటికి, శై

వమత సిద్ధాంతకుండును, శ్రీరామచంద్రుని భక్తుండును పోరా
టము జరిగి పురవాసులు నాందోళకముగా నుండెను ఈభ
క్తుడు శ్రీరామచంద్రుని భక్తునవలె సన్యాసిరూపమును ధరించి,
శ్రీ శ్రీ శ్రీ విశ్వనాథాలయమునందున్న అర్చకుడు ఆతడు దేవళ
ములో ప్రవేశించి దానిని అపవిత్రము చేయవలదని శాసించె
ను. అర్చకునిచే అగౌరవమును బొందుటకారణమున రామదా
సు వ్యాకులహృదయుడై దేవాలయముబైట నట్టినేలపై బడి
శ్రీ విశ్వనాథునిపేరట స్తోత్రపారాయణ మారంభించెను. రామదాసు
భక్తిలో పరవశుడైయున్నప్పుడు శ్రీ విశ్వనాథుని విగ్రహము దేవా
లయములో లేకుండుట అర్చకులలో నొకరు కనుగొనిరి. పవి
త్రవంతముగు సన్న్యాసిని అగౌరవ పరచుటచేతనే యిట్టి విపరీత
చర్య సంభవించెనని అర్చకులందరును ఊహించిరి. అర్చక
ులు భయకంపితులై రామదాసుని సామీప్యముజేరి తప్పును
మన్నింపుమని వేడుచు ఆమహాభక్తుని దేవాలయములోనికి స
యముగా తీసికొని వచ్చిరి. శ్రీ విశ్వనాథుని విగ్రహము నిజస్థ
లములోనే యుండుటనుగని అర్చకులు పరమానంద భరిత
లయ్యిరి. వారందరు ఆశ్చర్యనిమగ్నులై రామదాసుని భ
సాంప్రదాయములను నానావిధముల పొగడి సంతోషాంతరం
భరితులైరి. ఆతడు అచ్చట కొన్ని దినములుమాత్రమే నిలచి
'హనుమాన్ ఘాట్' అను పేరుచే బరగుదానిని స్థాపించి
దానిపై హనుమనునికి విగ్రహమును ప్రతిష్ఠించెను. వారణ

సిలో చేయదలచుకొన్నదంతయును నెరవేర్చి అయోధ్యానగరమునకు ప్రయాణమై త్వరలోనే చేరెను. వారణాసి దర్శనాంతరమున ఆతడు అయోధ్య, మధుర, బృందావనము, గోకులం, ప్రయాగ మొదలుగాగల మహాక్షేత్రములను దర్శించి జీవితమును ధన్యము చేసుకొనెను. ద్వారకానగరమును చేరి శ్రీరామచంద్రుని విగ్రహ మచ్చట ప్రతిష్ఠించి దానిచుట్టు కన్నులపండువు గావించు దేవాలయమును నిర్మించి భక్తి ధర్మమును చాటెను. భగవత్ భక్తి స్వాభావికమైనదనియును, అద్దాని పొందుటకు సులభమైన మార్గములు కలవనియును, ప్రేమయనునది మతమునకు మూలసూత్రమనియును విశదీకరించెను. తరువాత ఆతడు ఆపుణ్యక్షేత్రమును విడువ నుద్దేశించి, శ్రీరామచంద్రుని మతముయొక్క భోగరాగములను ప్రియశిష్యుల కప్పగించి వారి సెలవును గైకొని పంజాబు ప్రదేశమునకు ప్రయాణమయ్యెను. గురునానక్ సాంప్రదాయకులు రామదాసువారిని కలుసుకొని వారి వేదాంతజ్ఞానమును కొనియాడి తమ మధ్యను నిలువుమని వేడిరి. మతవిషయములకు సంబంధించిన చర్చలు సన్యాసులతో తీవ్రముగా సలిపి ప్రపంచమందంతటను యెత్తైన మహాపర్వతమని పేర్వడ్డ హిమాలయమువంక పయనమై నద్దానిని సందర్శించి అమందానంద భరితుడయ్యెను. తూర్పున ప్రసిద్ధిజెందిన బద్రీనారాయణము, కేదారి, వదతర

ములగు పుణ్యభూములను సందర్శించి సమభూమిని ప్రవేశించెను.

శ్రీ జగన్నాథమును సందర్శించుట కుత్సాహపూరితుడై ఆ పుణ్యక్షేత్రమును చేరి అచ్చట కొంతకాలముండ నిశ్చయించెను. అగ్నికాంతి నేవిధముగా నెవరును బట్టలతో కప్పుచలేరో, అదేరీతిని పరిపక్వమైన మనస్సు నట్టే ప్రకాశింపకుండ జేయజాలము. మూకమూకలుగా జనులుచుట్టును చేరి ఆతని బోధనలను శ్రద్ధాభక్తులతో వినుచుందురు. వాని శిష్యులుగానుండి కృతార్థులగుటకు వారికవకాశము కలిగెను. శ్రీజగన్నాథంలోకూడా శ్రీరామచంద్రునికి దేవాలయము నొకదానిని ప్రతిష్ఠించి ధన్యుడయ్యెను. దక్షిణ హిందూస్థానములో రామేశ్వరమును చూడనివారి జీవితము సార్థకముకాదని యెరింగి ఆక్షేత్రమునకు శ్రీ జగన్నాథమును విడిచి ప్రయాణమాయెను. దారిలో ననేకములగు పుణ్యభూములను సందర్శించి రామేశ్వరమును ప్రవేశించెను. మరికొన్నినాళ్లు గడచినతరువాత తీర్థయాటనము సంపూర్ణమయ్యెను. సముద్రమునుదాటి లంకాప్రదేశమును చేరెను. ఆప్రదేశమును చూచునప్పుడు వాని హృదయము సంతోషములో తాండవమాడుచుండగా అది తనకు యిష్టదేవతయైన శ్రీరామచంద్రునికి లీలాప్రదేశమని జ్ఞప్తికివచ్చి వాని మనస్సును మరింత సంతోషవంతముగా జేసె

ను. శ్రీరామచంద్రుని వీరప్రతాపమును పద్యగద్యములలో వ్రాయ మొదలిడెను. ఈకాలమందు వానిచే రచింపబడిన పద్యములను మహారాష్ట్రములో ప్రస్తుతమందుకూడ భక్తులం దరును చదివి శ్రీరాముని ధ్యానింతురు. పండ్రెండు సంవత్సర ములను తీర్థయాత్రలలో గడపి, అనేక కష్టములకు లోనై నాసిక దగ్గరనున్న పంచవటీమహావనమును ప్రవేశించెను. దేశాటనముచేసి, పవిత్ర క్షేత్రములను గాంచి ధన్యత గాంచె ను. పంచవటీ వనములో కొంతకాలము గడపి, పొయిరనబ్ గ్రామము చేరి ఏకనాథస్వాముల మరణవార్తను వినినంతనే పొంగి పొరలి వచ్చుచున్న దుఃఖమును పట్టజాలక ఆ మహా పురుషుని స్మారక దినమహోత్సవమును శోకపూరితమైన మన స్సుతో సందర్శించెను. ఇరువదినాలుగు వత్సరముల కాలము దేశాటనము చేసి స్వగ్రామము చేరి తల్లిగారి పాదాక్రాంతు డై ఆమెను పూజింప దొడంగెను. వానిలో నావిర్భవించుచున్న భక్తిజ్యోతిని గ్రామస్థుల హృదయములో ప్రవేశింపజేసి తల్లి గారి యనుమతిమీాద గ్రామమును విడిచెను. సిద్ధపురుషుడైన రామదాసు తల్లిగారికి మతావేశము, ఆత్మజ్ఞానము ప్రసాదిం చెను. సత్యజ్యోతి ప్రకాశించి ఆమె కుమారుని జ్ఞానసంపత్తి నెరుగునట్లు జేసెను. స్వగ్రామమును విడచి పంచవటీ వనము ను తిరిగిచేరి ప్రధానభక్తుడైన వుద్ధబ్ గోస్వామిగారి సాంగత్య మును సంపాదించి ధర్మజీవనమును ప్రచారింపదొడంగెను.

రామదాసులవారు దేశాటనము సలిపి, పుణ్యభూములను సందర్శించి మతప్రచారమును చేయుటయే గాక, సాంఘిక జీవనమును, రాజకీయమును సంపూర్ణముగా తెలుసుకొనెను. పంజాబు దేశములో గురుకులాదర్శముల ననుసరించి సిక్కు మతస్థులు నూతన భావోద్రేకమున ఆత్మిక బలమును తమలో పెంచుచున్నారు. రాజపుతానాలో కూడ రాజసింగుగారి నాయకత్వమున క్షత్రియవంశస్థులందరును బల పరాక్రమమును సంపాదింప దొడంగిరి. ఈ నూతనశక్తిని జూచి రామదాసులవారు హిందువులలో నంతర్గతమైన ఆత్మికశక్తిని విజృంభింప జేయయత్నించెను. రాజకీయశక్తి నలుదిశల వికసించుటచూచి హిందూరాష్ట్రమును స్థాపింప నుద్దేశించెను. మత శిక్షణతో సహా మహారాష్ట్రులు జీవితాదర్శములను ఎరుంగుటకు అవకాశ మేర్పడినదనియు, స్వతంత్ర హిందూరాష్ట్రమును మహారాష్ట్రములో స్థాపించుటకు పరిస్థితు లున్నవనియు నూహించి స్వదేశమును ప్రేమించుచున్న సన్యాసి మహారాష్ట్ర దేశమంతయును సంచారము చేసెను. ఈ నూతనభావమును యింటింట ప్రచారము చేసెను. దేశము, ధర్మముపేరిట జనుల శక్తిని కేంద్రీకరించి, విజృంభించుటయే గాక సంపూర్ణస్వాతంత్ర్యము నుసంపాదించుట ప్రతివాని కర్తవ్యమని బోధచేయు కాలమున మహాప్రకాశవంతమైన దృశ్యము రామదాసుని దృష్టికి గోచరమయ్యెను. ఈ కాలమందున మహారాష్ట్రములో

నొక ధనికుడైన జాగీర్ దారుని కుమారుడు జనులు స్వాతంత్ర్య మునకై ప్రయత్నించుట వారల పరమకర్తవ్యమని బోధచేయు చుండెను. జనులలో స్వాతంత్ర్యేచ్ఛ వికశింప పాటుబడుచు న్న యువకుడు ప్రజలను బాధించుచున్నటువంటి మహమ్మదీ య ప్రభుత్వము నంతరింపనుద్దేశించి పని చేయుచుండెను. ఈ మహాధీరుడు శివాజిమహారాజు. శ్రీ శివాజి మహారాజు రామ దాస స్వాములవారిని సందర్శించి వారితో సాంగత్యమును సం పాదించుట మహారాష్ట్రుల చరిత్రలో నొక ప్రధానాంశము.

బాల్యములో శివాజిమహారాజు తల్లిగారైన జీజీబా యిగారిచే పోషింపబడినందులకు యుక్త ప్రవర్తనను, సుస్వభా వమునను ఆతడు పేర్గాంచెను. ఆతడు బాల్యదశవిడచి యుక్తప్రా యుడైనతరువాత దాదాజీకండదేవుగారి చెప్పుచేతలలోనుండి అధిక జ్ఞానవంతుడయ్యెను. యువకుడైనతరువాత రామదాస స్వాములవా రతి శ్రద్ధాభక్తులతో నీబాలుని చేరదీసిరి. శ్రీశివా జిమహారాజు పైచెప్పిన ముగ్గురి సహాయమున ధర్మబుద్ధి, స్వా తంత్ర్యేచ్ఛ, సుస్వభావము మొదలుగాగల సుగుణసంపదల నలవరచుకొనెను. శివాజీమహారాజు రామదాసుగార్ల మధ్య వర్ణింపరాని ప్రేమానురాగ మేర్పడుటంజేసి, ఒకరి జీవితచరిత్ర ను అవలోకించునప్పుడు రెండవవారి జీవితమునుసయితమా లోచింపవలసియుండును. రామదాసుని బోధనలులేనిది శివా

జిమహారాజు దేశభ్రష్టుడగుటకు వీలుండకపోయెడిది. శివాజివంటి ధీరుడు మహారాష్ట్రమున లేనిచో, రామదాసస్వాములవారి కోరికలు సఫలీకృతమగుటకేమాత్రము అవకాశ ముండక పోయెడిది.

# ఆరవ అధ్యాయము.

## రామదాసుని ప్రచారమునకు ముందు దేశపరిస్థితులు.

జనులను సోమరితనమునుండి తప్పించుటకు స్వాముల వారు తమ మతప్రచారము నారంభించిరి. జ్ఞాన సంపన్నుడగు టంచేసి, దేశీయుల శక్తి ఎచ్చట నున్నదో, వారల పతనమునకు హేతువేమో అతడు తన సూక్ష్మబుద్ధిచేత త్వరలో స్పష్టముగా తెలిసికొనగలిగెను. స్వశక్తిపై నాధారపడుట యనునదెట్టిదో వారు మరచినందున జను లుపతనులైరి. మహారాష్ట్రములోకూడా యీ పాపము లేకుండలేదు. ఆత్మనిర్భరత గలవాడు స్వకర్మములను, దేశసేవను ఎట్లు చేయవలెనో బాగుగ నెరుంగగలడు. సామాన్యజనులలో ఆత్మవిశ్వాసము, ఆత్మనిర్భరత సంపూర్ణముగా నశించి దేశైహిక విషయములతో సంబంధము వదలుకొనిరి. వారల దుర్గతినిజూచి కడు దుఃఖితుడై, రామదాసస్వామి మతోద్రేకమువలననే జనులు తరింపగలరని భావించెను. ఆత్మజ్ఞానమువంటి విలువగలది యింకొకటి భువిలో లేదని అనుభవ పూర్వకముగా తెలిసికొనెను.

పదునేడవ శతాబ్దమునాటి మహారాష్ట్రులు సాంఘిక,

రాజకీయ జీవనమును కళంకపూరితముగా జేయుటయేగాక, వారి పూర్వచరిత్రను మరచి, భవిష్యత్తును తేజోవంతముగా జేయుటకు ప్రయత్నింపక, దేశచరిత్రకు కళంకము దెచ్చిరి. సర్వకాల సర్వావస్థలయందున్న జనులు నిరుత్సాహులై, ముందుకు రానున్న ఉత్కృష్టావస్థను పాడుచేసి, రాజకీయ పునరుద్ధరణమున కేమాత్రము వీలులేనట్లు చేసుకొనిరి. అంతర్గతమైన పోరాటములను పెంచి స్వతంత్రజీవనమునకుగాని, దేశగౌరవమును నిలబెట్టుటకు గాని యత్నింపకుండిరి. నిర్జీవకళలు దేశమందావరింపబడి జనులు సూద్రునకు సమతుల్యుడగు రాజు తమ దేశమును స్వాధీనము చేసుకొనయత్నించువానికి సయితము సాహాయమిచ్చుదురు. ప్రజల మహాభాగ్యముచే వారల దుర్నీతిపరులు, దేశద్రోహులుగానున్న కాలములో కూడ మహారాష్ట్రములో మహాపురుషు లుద్భవించుచుంటిరి. కాని ప్రస్తుతమందట్టిలాభము లేకుండుట కడు శోచనీయము. దక్కను ప్రాంతమంతయును మహారాష్ట్రుల సాహాయముచేతనే మహమ్మదీయులు స్వాధీనము చేసుకొని రాజ్యమును స్థాపించిరి. స్వజాతిపక్షమున జనులు అస్త్రధారులై శత్రువుని తరుముటకు ప్రయత్నింపలేకుండుట విచారకరమైన సంగతి. దేశాభిమానులచ్చటచ్చట లేరని చెప్పుట కష్టమైనను, వారల సంఖ్య ఆకాలమందు బహుస్వల్పము. పరరాజులిచ్చు గౌరవపదముల నాశించి మహాపురుషులువారల పురోభివృద్ధికై చేయు పనులన్ని

టిని పాడొనర్చుకొనుట కనేకులుండిరి. దేశమంతయును అంధకార బంధురమై యుండెను. జనులు ఆకాలమందు హేయమగు కార్యములలో నిమగ్నులై, పరరాజుల సేవజేయుచు ధనార్జనయందే మనస్సును లగ్నముచేసి దేశము దాస్యకూపములో మునుంగుటకు మూలకారకులు. మహమ్మదీయుల రాజ్యమును నిలబెట్టుటకు పాటుబడిన నాయకులు సామాన్యజనుల దుఃఖములకు విచారింపరైరి.

మహమ్మదీయభటులు పొలములలో పండియుండు పంటల నన్నిటిని అనుభవించి, వ్యవసాయదారునికి భోజనము లేకుండ జేసి దేశమును దారిద్ర్యదేవత కప్పగింతురు. సాంఘిక అవస్థ చూడగా దుఃఖము కల్గించును. మహారాష్ట్ర జాగీరుదారులు, ధనికులు మహమ్మదీయ ప్రభుత్వోద్యోగులకు సంతోషమును కల్గించుటకు ఆత్మగౌరవమును గోల్పోవుటకైనను వెనుదీయరు.

హిందువులలో సర్వైశ్వర్యములు నశించినను మతములో విశ్వాసము మార్పుజెందలేదు. ప్రాణము పోగొట్టుకొనుటకైనను వారు సమ్మతింతురు గాని వారల మతమునకు కళంకము రాకుండ కాపాడుకొనెదరు. ఈ హిందూ మతధర్మములను రూపు మాపజేయుటకు కంకణముగట్టిన మహమ్మదీయరాజులపై దండెత్తుటకేమో యనునట్లు యనేక సన్యాసులు యీ

యుగములో నుద్భవించిరి. హిందూ మతధర్మములను సర్వదా నొక జ్యోతివలె జనుల దృష్టిలోనుంచి మత ప్రచారము ద్వారా వారల నీసన్యాసులు హెచ్చరించుచుండిరి. రామదాసు వాని ప్రతిజ్ఞను సర్వత్యాగులైన సన్యాసుల సాహాయము లేనిదే నెరవేర్చియుండునో లేదో చెప్పుట కష్టము. మహారాష్ట్రములో హిందూ మత సాంప్రదాయము లడుగంటిన ఆప్రదేశమంతయును మహమ్మదీయమతమునకు లోనైయుండెడిది. ఇట్టి క్లిష్టపరిస్థితులలో దేశమున్నప్పుడు రామదాసు ప్రజల అంతర్గతమైయున్న శక్తులను విజృంభింప జేయయత్నించెను. వాని ప్రచారముచేతనే జనులు తిరిగి మతోద్రేకులై, ఆతడు ఘంటాపథముగా బల్కుచున్న మాటలు వారలలో జ్ఞానజ్యోతిని నెలకొల్పెను: 'తెలివి తెచ్చుకొనుడు. మావిముఖత పోగొట్టుకొనుడు' అని పదే పదే ఆతడు ఘోషించుచుండును. త్వరలో రానున్న మహారాష్ట్ర రాజ్యమునకు దిట్టమైన పునాదులవేసి, మహమ్మదీయులకు వశమైయున్న ప్రదేశమును తన స్వాధీనము చేసుకొనుచు శివాజి మహారాజు బ్రాహ్మణులకు, పశువులకు రక్షకుడనే బిరుదాంకమును పొందెను. వాని పరాక్రమమును జూచి కొందరు మహారాష్ట్ర అధిపతులు అసూయాభావముతో వాని కపజయము కలిగించుటకు యత్నించుట వారల కర్తవ్యమని వారెన్నడును యూహించుట లేదు

మహారాష్ట్ర అధిపతులందరును పరరాజులిచ్చిన లజ్జాకరమైన జాగీరుల నందుకొని తృప్తిజెందిరి. ఆకాలములో మహమ్మదీయ రాజులనుండి తమకు, తమ బిడ్డలకు జాగీరులను సంపాదించు వారు ఘనమైనవారలగా పరిగ్రహింపబడుచుండిరి. దేశద్రోహులమధ్యను శివాజి మహారాజొకడే స్వతంత్రరాజ్యమును స్థాపింపవలెనని యూహించుచుండెను.

అనేకులు స్వతంత్ర్యరాజ్యమునకు యత్నించి విఫల మనోరథులగుటను కన్నులార జూచినజనులకు యితడు తన కోరికను నెరవేర్చునని యెన్నడును నమ్మకములేదు. మతో ద్రేకముపై నాధారపడి పనిచేసినగాని స్వతంత్ర రాజ్యస్థాపనము గానేరదని రామదాసు యెరుంగును. అందరి నేకముఖులుగా జేయుటకు మత ప్రచారము చేసి, సర్వాంతకుడైనట్టి పరమేశ్వరుని ధ్యానించుట ప్రతివాని కర్తవ్యమని అతడు బోధ చేసెను. దీనితరువాత జాతీయభావములలో జనులలో నుద్రేకము పుట్టించుటకు పరిశ్రమచేయుట అతనిపని. అన్నిటికంటె ప్రధానమైనది నిరాడంబమైనట్టి, శక్తి వంచనలేని పని.

# ఏడవ అధ్యాయము.

---

## మత, రాజకీయప్రచారము.

---

దేశ మశాంతిలో మునింగియున్నప్పుడు, రామదాసు దానికి జీవకళలిచ్చుటకు పాటుబడ నారంభించెను. రానురాను ప్రజలు మత, రాజకీయవ్యవహారములపట్లవిముఖులగుట అతడు జూచెను. హారందయని పేర్గాంచిన వనములోనికి బోయి ఒక గుహాలో నిలచి సంఘాభివృద్ధికై దీర్ఘమైన ధ్యానమును గావింపదొడంగెను. అచంచలమైన భక్తి, ఆత్మజ్ఞానము స్వశక్తిపై నాధారపడుట మొదలగునవే వానిసొత్తు. ఈ సుగుణసంపదయే వాని దృఢసంకల్పమునకు మూలాధారము. మతోద్రేకము, స్వాతంత్ర్యేచ్ఛ యెట్లు దేశీయులలో పునరుద్ధరింపవలెనని ఆతడు తదేక ధ్యానముతో నాలోచింప యత్నించెను. మహూాసి వాస్తవ్యుడగు నారాయణబువగారును, బద్గాం వాస్తవ్యులు జయరామ గోస్వామిగారును రామదాసుని కలుసుకొనుటకు నానావిధముల వెదక నారంభించిరి. అతడు వారల నధికప్రేమతో గౌరవించి బద్గాం, మహూాసీ గ్రామములను సందర్శించి అనేకమంది సన్యాసులను గలసుకొనెను. సన్యాసులను కలసుకొనునప్పుడు అతడు సంతోషాంతరంగ భరితుడగును. వారు

కూడా వాని సమర్థుడని పిలుచుచువచ్చిరి. సన్యాసులే రామదాసునకు ముందు మతప్రచారము దేశములో గావించుచు ప్రజల నుత్సాహవంతులుగా జేయుచుండెడివారు. వారలు తరువాత వారితో కలసికొని వలసిన సహాకారమిచ్చి మతప్రచారము ద్విగుణోత్సాహముతో సాగునట్లు సహాయ మొనర్చుచుండిరి.

కొన్ని దినములు గడచిన పిమ్మట అతడు హారంబాగుహను విడచి అంతకంటె భయంకర మైన వనములోనికిబోయి శతారా జిల్లాలో సకాలియనే ప్రదేశములో తపమాచరించుటకు నిలచెను. ఎట్టిఏకాంతవాసములో నతడుదాగినను జనులు మూకమూకలుగా వెళ్లివానికి పాదపూజ లొనర్చుచుండిరి. క్రింద చెప్పబడిన మాటలనుబట్టి అతడు ఏకాంతప్రదేశములలో నుండుటకు సర్వదా వాంఛించుచుండెడివాడని తేటతెల్లమగును. "పరమాత్మను సందర్శించుట ఏకాంతవాసులకె సాధ్యమగును. అందుచేత ప్రతివాడట్టి స్థలము నేర్పాటు చేసుకొని తపస్సు మొదలిడవలెను. ఇతరులకు సాధ్యము కాని వనప్రదేశములలోనుండి ధ్యానములో నిమగ్నులైనవారే భగవత్ సన్నిధానమును చేరగలరని' యెల్లప్పుడు అతడు బలుకుచుండును.

చకాలులోనున్న కాలములో నాతడు గ్రామములుగాని, నగరములుగాని చూడవాంఛింపలేదు. వానిని చూచిన

సామాన్య ప్రజలు అతడు వెర్రివాడని యూహించుచుండిరి. కాని వాని సాంగత్యమును సంపాదించినవారు వానిలో ప్రకాశించుచున్న తాత్త్వికజ్ఞానమునుజూచి స్తంభీభూతులై పాదాక్రాంతులగుదురు.

సన్యాసత్వము సాహసములేనివారికి చెల్లదని పెక్కు రూహింతురు. నిజమాదవలెనన్న, ఆవాదములో కొంత సత్యము లేకుండ లేదు. ప్రసిద్ధికెక్కిన గీతారహస్యములను బోధచేసుకొన్న, తదనుగుణ్యముగా జనులలో పనిచేయువారే కర్మయోగులని గణింపబడుదురు. సంసారభారమును వహించుటకు భయపడి సన్యాసాశ్రమును స్వీకరించువారు కేవలము పిరికిపందలు.

సంఘములో రామదాసువంటి సన్యాసి ఉదయించుట సామాన్యముగా జరుగదని దేశచరిత్రబోధచేయుచున్నది. సర్వమును త్యజించి ఆశారహితులైనవారికే సన్యాసియను పదము వర్తించును. కార్యరంగములోవారుపనిచేయు చుందురు. అట్టిసన్యాసుల శిష్యులు కర్మబద్ధులై పనిచేయునట్లు శాసింతురు. జీవితమంతయును కర్మాచరణచే నిండినిబిడీకృతమై యున్నదని శ్రీకృష్ణులవారు బోధచేయుచుండెడివారు. కర్మాచరణచేయుట

యేజీవితాదర్శమని నమ్మువారందరు మతవిషయములలోగాని, సాంఘికవిషయములలోగాని ఆశయమును విడువజాలరు. రామదాసు సంఘసేవను నిష్కలంకభక్తితోచేయుట ప్రతిమనుజుని కర్తవ్యమని బోధచేయుచుండును. లేనిచో, జన్మభూమినుండి దూరులమై మనము అధఃపతితుల మగుదుము. తమకర్తవ్యముల ను మనుజులు నెరవేర్చినను, నెరవేర్పకున్నను పరిగించకము మాత్రము కాలప్రవాహములో నీదుచునుండును. కాని ప్రపంచకమురీతి యేలాగున్నను, మనుజులు తమవిధికర్తవ్యములను గావించుచు ధన్యులగుటకు పాటుబడుట సమంజసము. రామదాసు తనదాసబోధలో నీవిధులను చెప్పియున్నాడు. సర్వసంగపరిత్యాగులైన సన్యాసిమత పునరుద్ధరణ మొకప్రధానకర్తవ్యము. వారుధర్మబద్ధులై, న్యాయబుద్ధిని గలిగియుండవలెను. కర్మరంగములోనికిదిగి దేశపరిస్థితులను జాగరూకతతోగమనించుచు, మతప్రచారముచేసి. తాత్వికశక్తి జనులలో వికసించుట సన్యాసులపనియైయున్నది. త్యాగులైన సన్యాసులు కర్మమార్గమును సుఖదుఃఖములను ఒకేరీతినిలీసికొనుచు, వైరాగ్యమార్గము నెన్నడును విడువక జీవనయాత్ర గడపుచుండవలెను. ఓర్మి, శాంతబుద్ధిగలవారై, ఐహికచింతలన్నియు నస్థిరములని యెరింగి సన్యాసులు లోకకళ్యాణమునకు అవశ్యకాదులు పా

టు బడుచుండవలెను. వారు వేదశాస్త్రములలో నెక్కువ వి జ్ఞానమునుపొంది ఉపాసనమార్గముల నన్నిటిలో నుత్తీర్ణు లైయుండవలెను. పరమాత్ముని ధ్యానములోవారు మ త్తులగుటంజేసి, దుర్మార్గులలో, పరనింద, ఆత్మస్తుతి చేయువా రలలో ధర్మజీవనము నెలకొల్పగలరు.

రామదాసుభఫాల్‌లో శ్రీరామచంద్రుని విగ్రహమును స్థాపజేసిన తరువాత, అతడు మారుతి జన్మదినమహోత్సవము ను, శ్రీరామనవమి నధికోత్సాహముతో గావించెను. ఈమ హోత్సవ సందర్భమున వేనవేలు జనులు దేవాలయములో స మావేశమై, పురాణములను, ఇతిహాసములను చదివి, మ తాధిక్యతను, స్వాతంత్ర్యేచ్ఛను బోధచేయునప్పుడు వారువిన యపూర్వకముగా వినుచుందురు. రామదాసుబోధనల ననుస రించి, జనులు అవతారపురుషుల్ను దైవతుల్యులుగా భావించి పూజించుచుండిరి. తాత్వికబోధనలుచేసి అతడు వారలలో మతకాంక్ష స్ఫురింప జేసెను.

సామాన్యజనులలో విద్యావ్యాపన మత్యవసరమని ఆ కాలమునందే అతడు బోధచేసెను. తాను చేయనిపనిని యిత రులకతడెన్నడును బోధచేయడు. ధర్మజీవనము బోధనకన్న, దానిని కార్యాచరణలో జూపుట ఘనమైనదని అతడుఎల్లపుడు

ను భావించును. తమజీవితమును ధర్మబద్ధమైనదిగ జేసికొని ఇతరుల జీవితమును సంస్కరించుటకు మతభోధకులు ప్రయత్నించుచుండవలెను.

వానికి డంబాచారమెంతమాత్రము నిష్టములేదు. అనేకమతభోధకులు దేశమందున్నను నిజమైన దేశసేవకులుండుట అరుదు.

రామదాసు అప్పుడు 'మనస్సుశ్లోక' యనెడు కరపత్రమొకటి పద్యరూపమున వ్రాసెను. నాల్గుపాదములుగలరెండువందల ఏభైశ్లోకము లిందుగలవు. దీనిలో శ్రీరామచంద్రుని ధ్యానములో జనులందరును పరవశులై యుండవలసియున్నదని అతడు సలహా చేసెను. పరమార్థమునకిది నిజమగుమార్గమని దీనిలో బోధచేసెను. భిక్షముచేసుకొనుటకు వెళ్లినప్పుడువాని శిష్యబృందము శ్లోకములను పఠించి, వాటిసారమును ప్రజలకు తెలుపుదురు. ఈశ్లోకరత్నములు జనుల విముఖతను సంపూర్ణముగా పోగొట్టి, వారలలో నూతన వాంఛను, శక్తిని ప్రవేశ బెట్టెను.

మొట్టమొదట ప్రతివాడును వానివిధికృత్యములను చక్కగా నెరవేర్చవలసియున్నది. కర్మమార్గముద్వారా పరమాత్ముని ఆశీర్వాదమును బొందవలెను. ఉపాసకుని జ్ఞానసంపత్తి మోక్షమునకు దారిచూపును.

కర్మమార్గమును ప్రచారము చేసి రామదాసు దేశములో సఖ్యత నేర్పరచెను. శ్రీరామచంద్రునికి మనస్సు సమర్పణచేసి, ప్రతివాడును ప్రాపంచక విధులను సరియైనరీతిగా నెరవేర్చి, వర్ణాశ్రమధర్మముల పాలన చేయవలెను. సరియైన నిబంధనలననుసరించి పనిచేయువాడు బోధకుడుగానుండుటకు తానొప్పిందని జ్ఞానమును సంపాదించును. జ్ఞానమార్గము మోక్షమార్గమునకు ప్రథమసోపానమనునదే 'మనస్శ్లోక' యను గ్రంథముయొక్క బోధన. ఆగ్రంథమనేకభాగములుగా విభజింపవచ్చును:-- (1) భక్తియొక్క ప్రాధాన్యము. (2) శ్రీరామునిభక్తివలన గలుగులాభములు. (3) సజ్జనసాంగత్యమువలన గలుగులాభములు. (4)మనస్సు, వాక్యము, కర్మాచరణ సమ్మేళనముల విలువ. (5) ఇంద్రియ నిగ్రహమువలనకలుగు ప్రయోజనము. (6) ఇతరులపట్ల దయకలిగియుండుట. (7) వితండవాదము, అనవసరపు ప్రేలాపన. (8) వివేకము ప్రయోజనత. (9) ఆచారకుని ప్రత్యేకలక్షణము. (10) శ్రీరామచంద్రుని ప్రత్యక్షము.

రామదాసుని మతానుష్ఠానము జనులలో స్థావరమేర్పరచుకొనిన సోమరితనమును రూపుమాపుచేసినందులకు, జనులు వానినుండి దీక్షాగ్రహణమును పొందవలెనని లాలించుచుండిరి. శివాజీ మహారాజుని కొలువులో నున్నవారలలో ననేకులు వాని శిష్యులైరి. కాని ఆత్మలాభమునకై పాటుబడు శిష్యులపట్లవానికి ప్రీతిలేదు. అందుచేత, స్వార్థత్యాగులైన యువకుల కొందరిని శిష్యులుగ జేసి, దేశములో నానామూలల అనేకముల

గు మఠములను స్థాపించి, వానిమతసిద్ధాంతములను బోధచే యుటకు వారలను పంపి, వానియుద్దేశమును నెరవేర్చుకొనెను. సుమారు నూరుమఠములను స్థాపించి, డెబ్బదియిద్దరు శిష్యులను మఠాదిపతులనుజేసి ఆతడు మతప్రచారముగాఢముగాజేసెను. ఈమఠాధిపతులు త్యాగులను శిష్యులుగాజేసి వారలను మత ప్రచారార్థమై జనులమధ్యకు పంపుదురు. రామదాసుని ప్రధాన యుద్దేశమిదియే; శిష్యులు వానిసిద్ధాంతములను శిరసావహించిరి.

'మహాబీరుని' విగ్రహమీమఠములలో స్థాపించి, మఠాధిపతులందరును పవిత్రజీవనము గడుపవలసియున్నదని రామదాసుశాసించెను. శిష్యులు స్వార్థత్యాగులుగానుండుటయేగాక శాస్త్రజ్ఞానమువారలకు కలదు.

అతడు మఠములను దేశమందంతట స్థాపించిజనులలో నూతన శక్తి నుదయించుటకు కారణభూతుడయ్యెను. మహమ్మదీయుల ప్రచారము, పరిపాలన గాఢముగా జరుగుచున్నను, అతడు ప్రజలలో మతోద్రేకము కలిగించి, వారలకు స్వేచ్ఛాసంపాదనమునకు దారిచూపెను.

దేశము దాస్యకూపములో మునింగి, ధర్మజీవనమంతరించియున్నకాలములో వాణిజ్యము నభివృద్ధిచేయుట దుస్సాధ్యము. సుస్వభావమున్నజనులకు బోధపడకుండెను. కనికరముగాని, ధారాళమైన బుద్ధిగాని, లేని మహమ్మదీయ ప్రభుత్వములో మతప్రచారకుల కష్టములకు మేరలేదు. జీవకళలులేని జ

నులలో నాతనికి ఆశాంకురములనాటుట కష్టమయ్యెను. దేశము దాస్యకూపమునుండి తప్పించుటకు శిష్యులు నానావిధములపాటుపడి జయము గాంచిరి. హోయిగోల్సు మహారాష్ట్రభాషలో శిష్యులు మతప్రచారమును గావించుచుందురు. దేశస్వాతంత్ర్యము పవిత్రజీవనమువలననే చేకూరగలదనివారుబోధ చేయుదురు. స్వాతంత్ర్య సంపాదనము మతోద్రేకమువలననే సాధ్యమగుననెడు సిద్ధాంతము జనులుగమనించిరి. సహసములేని దేశీయులలో రామదాసుని ప్రచారము ప్రోత్సాహము, ఆశ అంకురింపజేసెను.

శ్రీరామచంద్రుడు రామదాసునకు చేయు పనులన్నిటిలోను ప్రత్యక్షమగును. శాశ్వతానందమునకు ప్రతినిధిను శ్రేష్ఠమైన పరమాత్మతుల్యుడగు అవతారపురుషుని ఎంచుకొనినప్పుడేకళంకరహితమైన ఆశయములనులవరచుకొనగలడు. ఈకారణముచేతనే, రామదాసు శ్రీరామచంద్రుని యిష్టదేవతగా జేసికొని దేశమును క్లిష్టపరిస్థితులనుండి తొలగింపయత్నించెను. అశక్తియయిన దేశము శక్తిసంపాదనముకై పాటుబడనవసరముకలిగెను. అందుచేత శ్రీరామచంద్రుడే జనుల పూజకు తగినవాడు. అశక్తులుగానున్నవారలలో శక్తినికలుగజేయుటకు శ్రీరామచంద్రుడే తగినమహానుభావుడు. బ్రహ్మచారిగాయుండుటకు యుద్దేశించువానికి భక్తిజ్ఞానములను

బడ యత్నించువానికి, ఆతడే తగినదేవత. దేశస్వాతంత్ర్య మునకు పాటుబడుచున్నవానికిసైతము శ్రీరామచంద్రుడే తగిన ప్రభువు. తాత్వికశక్తి, పశుబలము, మనోబలము సమ్మేళనము చేసి, ఆశక్తిని జయప్రదముగా నుపయోగించువాడు శ్రీరామచంద్రుడే. నూతనమార్గములద్వారా ప్రజలబలమును పునరుద్ధరించుటకుగాను రామదాసు శ్రీరాముని ఎన్నుకొని పై చెప్పిన మూడుశక్తులను దేశములో ప్రజ్వలింపజేసెను.

పాశ్చాత్యులు ప్రాపంచికలోలులగుటంజేసి ధర్మబలమున్న వారెరుంగజాలరు. అందుచేత రాజకీయమును, ధర్మబలమును విడదీయలేమని వారెరుంగలేరు. మతమే మూలాధారముగా జేసుకొని రాజకీయ పరిజ్ఞానమునకు జనులు పాటుబడవలసియున్నదని రామదాసు బోధచేయును. వాని సిద్ధాంతములప్రకారము మనుజుడు భగవత్ స్వరూపుడు. పవిత్రజీవనముయొక్క పద్ధతుల ననుసరింపనిచో జీవితసారమును, సత్యమును వాడెరుంగజాలడు. బుద్ధిబలమున్నమాత్రమున తాత్వికశక్తి లభింపదు. ఈమూడుబలములను సమ్మేళనముచేసినప్పుడే దేశము దృఢత్వము సంపాదించి ఐహికజీవనము, పారమార్థికము నొకేసమయమందు పొందగలదు.

అధోగతిపాలైనప్పుడే దేశములోనైనను మతోద్రేక

మునశించి, మూర్ఖునివంటి స్వభావమునకు లోనగును. మతో ద్ధరణమే దేశమును సారవంతము చేయగలదు. రాజకీయము తోను, మతముతోను ప్రతివానికి సంబంధమున్నది. రామ దాసు యీ రెంటిని సమ్మేళనము చేసి, సుఖప్రదమైన జీవన యాత్రకు మార్గదర్శి యయ్యెను. గ్రీసుదేశము జ్ఞానవ్యాప్తికి పుట్టినిల్లని దేశచరిత్రవలన మనము తెలిసికొనుచున్నాము. రోము దేశము దానినుండి జ్ఞానసంపత్తిని పొందెను. రోమునుండి యది ఇంగ్లాండు దేశమునకు వ్యాపించెను. ఇంగ్లాండునుండి అది అమెరికా దేశములో వ్యాపించెను. ఈవ్యాపనములో ఆ గ్రీసు దేశపు జ్ఞానములో నంతర్గతమైయుండిన తాత్త్వికబలము రూపు మాసెను. తాత్త్వికజ్ఞానము లేనందున, పాశ్చాత్య దేశములు ప్రయోజనములేకుండ శాంతమును, సుఖము, రాజకీయ, ఆర్థి కసంస్కరణము యుద్ధములద్వారా నెలకొల్ప ప్రయత్నములు గావించుచున్నవి. అందుచేత రామదాసు దేశములో నీచత్వము, స్వార్థచింత పారదోలి, సత్యాన్వేషణము లోను, మతములోను జనుల మత్తులైనట్లు జేసి మహారా ష్ట్రము స్వార్థచింతను లేక లోకకల్యాణమునకు పరిశ్రమపడు నట్లు చేసి భారతజాత్యోద్ధరణమునకు బలమైన పునాదుల వేసెను.

శివాజి బీజపూరు ప్రయాణచరిత్రను చదువువారికి పూర్వమీ దేశమందు రాజులు దీనదరిద్రులు, స్త్రీలుసైతము రాజనీతి కలిగి పరిపాలనా విధానమును బాగుగ నెరింగియుండెడివారని బోధపడును.

బీజపూరు సంస్థానాధిపతి శివాజి తండ్రిగారైన షాజీగారిని తమ రొనిమిది సంవత్సరముల ప్రాయము కలిగియున్న కుమారుని దర్బారునకు తీసికొనిరమ్మని ఆజ్ఞాపింపగా, అతడు కోర్టుమర్యాదల నేర్పి కుమారునితోసహా వెళ్లెను. వంకదండములను పెట్టుచు దీనస్వభావముతో వారిని సందర్శించుటకు బదులుగా శివాజి తన సహజధైర్యముతో సుల్తానుగారివైపు భయము జనించు దృష్టితో జూచెను. ఆబాలుడు సలాముచేయనందున షాజీసుల్తానుగారిని క్షమింపమని దీనస్వరముతో నడుగుచుండగా కుమారుడు తటాలున దర్బారును విడచి బైటకు వచ్చెను. కుమారుని వెదకుటకు బైటకువచ్చి చూచినదానికి షాజీ కడుఅచ్చెరువునొందెను. గోవునుచంపుటకు సిద్ధముగా నున్నవానిని శివాజి ప్రత్యక్షముగా జూచెను. కండ్లు మిరుమిట్లు గన్నట్లు తన ఖడ్గముచే గోవునుచంపుటకు సంసిద్ధుడుగా నున్నవానిని చంపెను. షాజీ కుమారుని తొందరపాటుతనమునకు కూకలు వేయుచుండగా, హిందూమతము మంట కలియుచున్నప్పుడు దానిని సంరక్షించుట ఆత్మగౌరవముగల ప్రతి

మనుజుని కర్తవ్యమని శివాజితండ్రికి బదులు పలికెను. తల్లిగా రైన జీజీభాయిగారు రాజనీతి, మతావేశము కుమారునిలో గట్టిగా నాటి, ఆకాలమందు స్త్రీలుసైతము రాజనీతిలో పరిజ్ఞానము కలిగియుండెడివారని ఆమె ప్రపంచకమునకు వెల్లడి చేసెను. మతప్రచారము నాలుగుమూలల ప్రారంభమైనతోడనే, రామదాసు దక్కనుదేశములో సంచారము సల్పెను. మతప్రచారమువలన జనులు మేల్కొనెదరని ఆతడెరుంగును. మతబోధన జనుల హృదయములలో మార్పులుకలిగించి జాతీయభావప్రవాహము దేశములో నిర్విఘ్నముగా పారుచుండుటను చూచి ఆతడు కడుసంతోషించెను. ఆతని బోధనలు, ప్రచారము, శిక్షణ మొదలగు ప్రత్యేకలక్షణములు జనులకు సంతోషము కలిగించుచుండెడివి. భారతదేశము అత్యున్నతస్థానమును త్వరలో నాక్రమింపనున్నదని పరిస్థితులు చూపుచుండెను. దేశీయులు తమ సర్వస్వమును ధారపోసి మతమును నిలువబెట్టుకొనుటకు సిద్ధముగా నుండిరి.

అప్పుడప్పుడు రామదాసుని శిష్యులు తుంటరులుచేత అవమానింపబడుచుండిరి. కొన్నిసమయములయందు వారల ప్రాణములకు అపాయము కలుగునేమో యని భయముగా నుండెను. ఆహా! వారలఓర్మి, శాంతస్వభావము వర్ణనాతీతము

లు గావా! శిష్యులనిర్మలజీవనము రామదాసునిపట్ల జనుల యనురాగమును హెచ్చించెను. ఈ నూతన సందేశము మహారాజులలోను నిర్భేదలలోను గట్టిగా నాటుకొనెను.

## ఏనిమిదవ అధ్యాయము.

---

### మహారాష్ట్రపు పరిస్థితులు, శివాజి యౌన్నత్యము.

---

సహ్యాద్రి పర్వతరాజ మాక్రమించుకొని, మంచుచేత నావరింపబడి, ప్రకృతి సౌందర్యములేని ప్రదేశము, కష్టపడి సంపాదించుకొను కొలది ద్రవ్యముతో దృప్తిజెంది, కష్టములను సహించుటకు పేర్గాంచిన మహారాష్ట్రజాతికి పుట్టినిల్లయి యుండెను. ఈప్రకృతిచేత సైతమునిరసింపబడిఎత్తయిన పాషాణములచే నల్లుకొనబడియున్న దేశముకూడ ముసల్మానుప్రభువులదృష్టి నాకర్షించెను. దేశమందంతటను జయముగాంచి, గర్వోన్మత్తులై యున్న ముసల్మానుభటులు పెక్కుసారులు దండెత్తి దేశమును వశపరచుకొనుటకు ప్రయత్నించుచున్నను జనులు తమ సహజధైర్యముతో శత్రువుల నెదుర్కొని పరరాజుల పశుబలమునకు లొంగకుండుట ప్రశంసనీయము. చుట్టునున్న మహారాష్ట్రులపై దండెత్తి ఐదురాష్ట్రములను వారు స్థాపించినను, కొంకణ, మహారాష్ట్రదేశములుమాత్రము పరరాజుల యేలుబడిలో నుండుటకు యిష్టపడరైరి. విజయనగరదుర్గముపైని సంపూర్ణ స్వాతంత్ర్యేచ్ఛను నిరూపించు పతాకము శత్రువులలో నీర్ష్యాభావ ముదయించుచుండెను. ముసల్మా

నుల రాజ్యపరిపాలనము చాలమట్టుకు హిందువులచేతనే జరుపబడుచుండెను. ప్రకృతి సౌందర్యవిహీనత, వారల అపూర్వ స్వాతంత్ర్యేచ్ఛ, వారల స్వభావికలక్షణములు, విశాలమైన మహారాష్ట్ర రాజ్యస్థాపనమున కెన్నడు తోడ్పడుట లేదు. మహారాష్ట్ర దేశమంతయు నాకాలములో ననేకములగు చిన్నచిన్న సంస్థానాధిపతుల యేలుబడిలో నుండెను. దండెత్తుటకు వచ్చిన సామాన్యశత్రువుసైతము వారలలో నైకమత్యము పురికొల్పను. ఈ సఖ్యతయే శత్రువుని ఎదుర్కొనుటకు వారలకు ప్రబలమైన బ్రహ్మాస్త్రమువంటిది. మునల్మానుప్రభువులు సంస్థానాధిపతులను వెరచుచుండెడివారు. అనాదినుండి శత్రువుల యున్మాదమును లక్ష్యముచేయక, హిందువుల గౌరవము నిలబెట్టిన విజయనగరరాజ్యము కల్లికోట యుద్ధమందు పదిహేను వందల అరవైయైదవ సంవత్సరములో పతనముజెందెను. కాని హిందూజాతి శౌర్యప్రతాపము సంపూర్ణముగా నశింపలేదు. గోలుకొండ, బీజపూరు, అమద్ నగరము, విదర్ మొదలుగాగల రాజ్యములు మునల్మానుల స్వాధీనములోనున్నను కార్యాచరణలో హిందూనాయకులచేతనే పరిపాలింపబడుచుండెను. సైన్యదళముకూడ మహారాష్ట్రరక్తముచే నలంకరింపబడియుండెను. దుర్భేధ్యమైన దుర్గములు, గోపురములు హిందూ సంస్థానాధిపతుల స్వాధీనములోనే యుండెడివి. సేనాధిపతులుగాను, మంత్రులుగాను హిందువులనే నియమించి, వారల సలహాపైని

పరరాజులు రాజ్యపాలనము గావించుచుండెడివారు.

ముసల్మానుప్రభువులు నిరాటంకముగా తమ రాజ్యపరిపాలనము జరుపుటలేదు. షోడశ శతాబ్దములో మొగలాయిరాజులు దాక్షిణాత్య ప్రదేశమును ఆక్రమించుకొనిరి. సుమారు నూరు సంవత్సరములవరకు యుద్ధము జరిగి మహారాష్ట్రదేశములో జనులను వీరప్రతాపవంతులుగా జేసెను. చుట్టును రాజ్యములను స్థాపించిన ముసల్మానుప్రభువుల పక్షమున ఒకసారి, క్రొత్తగా రాజ్యస్థాపనమునకై పాటుబడుచున్న మొగలాయిప్రభువులపక్షమున వేరొకసారి మహారాష్ట్ర నాయకులు పోరాటము సల్పుచుండెడివారు. ఏది యెట్లయినను, సర్వకాల సర్వావస్థలయందును యుద్ధభూమియందే హిందూనాయకులు నివాస మేర్పరచుకొనిరి.

దౌలటాబాదు నివాసియగు షహాజీ భోస్లేయనునాతడు అహమ్మదునగర సంస్థానాధిపతియైన నిజామ్‌సాహియనునాతని కొలువులో నుండెను. నిజామ్‌సాయి వంశస్థులకును మొగలాయిరాజులకును జరిగిన మహాసంగ్రామములో షాజీగారు అహమ్మదునగర ప్రభువుల పక్షముచేరి చెప్పరాని సాహసముతో యుద్ధము గావించిరి. తుట్టతుదకు ఆనగరము మొగలాయిల స్వాధీనము కాగానే షాజీగారు బీజపూరురాజుని దర్బారులో నుద్యోగము సంపాదించి కాలయాపన చేయుచుం

డెడివారు. ఈతనిద్వితీయపుత్రుడు ఛత్రపతి శివాజియను నామ
ముచే విరాజిల్లెను. జీజీభాయి శివాజియొక్క తల్లిగారు. పద
హారువందలయిరువదియేడవసంవత్సరములో జన్మించెను. ఆ
కాలపు మహారాష్ట్ర గ్రంథకర్తలు మతావేశములో శివాజి
జన్మవృత్తాంతమునునతిశయోక్తులో వ్రాసి, వానిని దైవతుల్యుని
గా నిరూపించిరి. ఆవ్రాతలనిజానిజము లిచ్చట యోచించుట
అనవసరము. బాల్యమునుండియు అతడు తల్లిగారితో సహా
సివానరదుర్గములో నివాసమేర్పరచుకొనెను. షాజీగారు మరి
యొక కన్యను వివాహమాడి జీజీభాయిని పరిత్యదించెను.
ఈక్లిష్టపరిస్థితులననుసరించి ఆమె పుట్టినిల్లుచేరి కాలముగడపు
చుండెను. ఈకాలమందే శివాజీయనునాతడు ఆమెకు జన్మించి
శివానరు దుర్గమందే బాల్యమంతయును గడపెను. అసమాన
నమ్మకముతో తమవిధికృత్యములను జరిపినందుకు బీజపూరు
సంస్థానాధిపతి విశాలమైన జాగీరును షాజీగారికి బహుమతిగా
నిచ్చెను. బహుమతిగా నియ్యబడిన జాగీరును న్యాయముగా
వ్యవహారించుటకు కష్టమని తలంచి దాదోజీఖండదేవుని తన
కొలువులోనుంచి, జాగ్రత్తగా నద్దానివ్యవహారములను చూడ
మనిచెప్పి ప్రథమపత్నిగారైన జీజీభాయిని, చిన్నకుమారుడైన
శివాజిని అచ్చటనేయుంచి, వారలసుఖములకు యుచితరీతిని నే
ర్పాటుజేసెను. భర్తగారి యనుమతిప్రకారము ఆమెదాదో
జిఖండదేవుని స్వాధీనములోనుండెను. ధర్మస్వభావమునకును,

ఉన్నతబుద్ధికి ఆమె పేర్గాంచెను. శివానరు దుర్గములో నాతడున్నంతకాలము తల్లిగారితప్పయితరుల పరిచయము శివాజికి లేదు. తదితరపరిచయులు సామీప్యమున లేనందున ఆతనికి తల్లిగారిపట్లనున్న ప్రేమాతిశయము వేయిమడుంగులపెరిగెను ఆతడు శైశవావస్థలో సంపాదించిన జ్ఞానమునకు తల్లిగారే ముఖ్యకారకులు.

శివాజీవంటి మాతృభక్తి కలిగినవారు నవీన యుగమున నరుదు. సర్వసాక్షియైన పరమేశ్వరుని ఆదేశములనెట్లు నిష్ఠాగరిష్ఠుడైన భక్తుడు పాలించునో, ఆదేవిధమున ఆతడు తల్లిగారి యాజ్ఞానుసారము ప్రవర్తించుచుండెను. ధర్మజీవనము ఆతడు అలవరుచుకొనుట అత్యావశ్యకమని ఆమెఅనుదినము బోధచేయుచుండెను. తండ్రిగారిచే పరిత్యజింపబడి, తల్లిగారి ఆధీనములో సంపూర్ణస్వాతంత్ర్యమును గలిగి ఆబాలుడు దినదినాభివృద్ధి గాంచుచుండెను. పునహానగరమందు విద్యగరపుటకుగాను కుమారుని ఆమెదాదోజీఖండదేవునికి అప్పజెప్పెను. రాజనీతిలోను, సమరనీతి పరిజ్ఞానములో నాతడు యీబాలున్ని ప్రవేశపెట్టెను. గుర్రపుస్వారిలో, యుద్ధముచేయుటలో నఖండనైపుణ్యతను స్వల్పకాలములో నీబాలుడు గన్పర్చెను. సామాన్య జాగీరుదారుని మొగలాయి రాజులను గర్భశత్రువునిగా జేసినంత పరాక్రమము, వీర్యబలము, స్వధర్మనిష్ట మొదలగువానినాతడు చిన్ననాటనుండియు నలవర్చుకొనెను. జ్ఞానసంపాదనమునకై నిరంతరకృషి, అచంచ

లమైన యింద్రియనిగ్రహము, రాజోచితమయిన శుభాశనము ధైర్యము మొదలగునవి అపూర్వ సమన్వయము జెంది కిశోర మనస్కుడైన శివాజీ జీవనములోనవి స్ఫురముగా నుండెను. హిందూధర్మము పట్లవానికి గాఢమయిన భక్తి గలిగియుండెను. ఈసుగుణరాశి వానిచరిత్రను స్వాభావసిద్ధముగా నొకజ్యోతివలె వికసింపజేసెను.

నిష్ఠాగరిష్ఠుడైన శివాజీ హరికథ చెప్పునప్పుడుగాని, భగవన్నామకీర్తలలను పాడునప్పుడుగాని ప్రత్యేకశ్రద్ధతో వానినన్నిటిని విని యానందించును. రామాయణము, మహాభారతము మున్నగు పుణ్యకథలను వినుటకు పదేపదె నాతడు ఆశను పొడచూపుచుండును. ఈధర్మమార్గావలంభనమే ఆతనియవ్వనములో పునాదియై అనేకఘనమైనకార్యములను వానిచేత చేయించి వానిజన్మమును ధన్యతచేసెను. వేనవేలు కార్యములలో నాతడు నిమగ్నుడై కార్యభారము వహించి శక్తివంచనలేకుండ అహర్నిశాదులు పాటుబడునప్పుడు సైతము పరమేశ్వరుని ఆశీర్వాదము వానిశరీరమును తోడునీడవలె వెంబడించుచున్నదని మానసికముగా నాతడెరుంగును. ప్రాపంచికభోగములు, సంసారసుఖము కష్టనష్టములు వానికి పరమేశ్వరునిపట్లనున్న అచంచలమయిన గాఢానురాగమును పోగొట్టలేకుండెడివి. మంచిప్రాయములో నున్నప్పుడు దైవభక్తి మెండై ఆతనిని సన్యాసిగా జేయునేమోయని యితరులు భయపడుచుండెడివారు

తల్లిగారి ప్రోద్బలము, ధర్మప్రవక్తల సలహా శివాజి సన్యాసాశ్రమమును పుచ్చుకొనకుండ జేసెను. సాధుపుంగవుల, మహాపురుషుల సలహా లేనిదే ఏ కార్యము నాతడుతలపెట్టకుండును. ఆ కాలమందే తుకారామ్, రామదాసు, జయరామస్వామి ధర్మసంస్థాపకులుగా పేరెన్నికలుగాంచి సంఘములో నన్నిజాతులకును సమానహక్కులు కలవన్న ప్రచారము మహారాష్ట్రములో నొకనవీన భావప్రవాహమునకు హేతువయ్యెను. హిందూసంఘములో మతముపేరిట జరుగుచున్న పిచ్చినమ్మకములన్నియు నాందోళనము కలుగుచేయుచుండెడివి. ఔరంగజేబుగారి రాజ్యపాలన సంకుచితభావములపై నాధారపడి ముసల్మానులలోను, హిందువులలోను ద్వేషము, అసూయలు పుట్టింపదొడంగెను. మహమ్మదీయ ప్రభుత్వము జేయుచున్న ఘోరాన్యాయములను, మతసంకలితమును పద్యగద్యములో పాడుచుప్రచారకులు దేశమందు సంచారమును ప్రారంభించిరి. ప్రతిమనుజుడు నసూయభావపూరితుడై ఆక్లిష్టపరిస్థితుల నుండి విముదలకై నెదురుచూచుచుండెను. ధర్మము, దైవము, దేశముపేరిట శివాజి దుష్టపరిపాలనము నెదుర్కొని అసమానమైన వీరపరాక్రమముతో మహమ్మదీయ ప్రభుత్వముపై దండెత్తనుద్దేశించెను. మానవకోటియంతయును సోదరులనియు, వారుసమానహక్కులను స్వాభావికముగా గలిగియున్నారనియు జాతీయహృదయపీఠమందు అతడు నధిష్టింప సాహసించెను.

ధర్మబలమే అన్నిటికన్న శ్రేష్ఠమైనదని చిన్ననాటినుండి గ్రహించి, అద్దానిని వయస్సుమీరిన కొలది వికశింపజేసెను. వానిజీవనయాత్రను సారవంతముగాను, పవిత్రముగాను చేయుటకు ప్రఖ్యాతిగాంచిన సాధుపుంగవుడైన తుకారాముని దీక్షనొసంగుమని వేడెను. సాధుతుకారామ్ శివాజిని మోదార్చి సాధుశిఖామణియగు రామదాసునే దీక్షకై నమ్మకొనమని సలహానిచ్చెను. తుకారాముని యమూల్యరత్నములను వినినందులకు ధన్యుడనైతినని భావించి ఆదినమున కెదురు జూచుచుండెను. ఈయవ్వనములో పునహానగరవాస్తవ్యులయిన నిమ్మజాతియువకులకొందరిని జేరదీసి సైన్యదళమొకదానిని స్థాపించెను. సైన్యదళముతోకూడి ఆతడు ప్రభేదములగు దుర్గములను, గిరులను సందర్శించి భయంకరకాంతారములలోనికి జొచ్చి వనమృగములను వేటాడ మొదలిడెను. వానియనుచరులు యజమానుని మాటను జవదాటనెరుగరు. వీరల సహకారముచే నాతడొక రాజ్యమును స్థాపింప యత్నించుచుండెను. ఈసమయమందే బీజపూరురాజునకును కర్నాటకరాజునకును యుద్ధము సంభవించెను. ఆ రెండురాజ్యములును క్లిష్టపరిస్థితులలో నీదులాడుచుండగా బీజపూరు రాజ్యములో భాగమైన తోరణయనెడు దుర్గము నాతడు వశపరచుకొనెను. తోరణదుర్గము ముట్టడి వాని అసమానసాహసమును వ్యక్తీకరించి, ఆతనిఖ్యాతిని సమగ్రమహారాష్ట్రదేశమందంతటను వ్యాపింపజేసెను. ఈదుర్గము

ను బాగుగ కావలసిన మరామత్తులను చేయించి మురాబాద్ పర్వతముపై నొకదుర్భేద్యమైన దుర్గమును కట్టించెను. మురాబాద్ లో కట్టినదే యితిహాసప్రసిద్ధమైన రాయగడ దుర్గము. ఇదియే రామదాసుశివాజీలనివాసస్థానమయ్యెను. వీనిసౌజన్యశీలత, నమ్రత, సాహసము, ఉదారస్వభావము, దైవభక్తి అనేకమంది సుస్వభావకులైన మరాటియువకుల స్నేహమును సంపాదించెను. శివాజి బలపరాక్రమము మరాటియువకుల సహకారమున దినదినాభివృద్ధి గాంచుచుండెను. దాదోజీఖండదేవు 1647 వ సంవత్సరములో మరణించిన పిమ్మట వానిస్వాధినానుభవములోనున్న జాగీరునకు శివాజియే నధికారియై స్వయముగా నద్దానిని ఆతడువ్యవహరించుకొనుచుండెను. శివాజి అనుచరులలో మవాలీసేనానాయకుడైన తానోజీగారును, చాక్నాదుర్గముయొక్క హవెలుదారుడునరమాలు ముఖ్యులు. నరమాలుడు తనస్వంత దుర్గమును శివాజికి స్వాధీనముచేసివాని అపూర్వప్రేమబంధనమును వెల్లడిజేసెను. వానిఅనుచరులవంటి నమ్మకమైనవారు యితరనరపతులకు లభించుట దుర్లభము. చేరువనున్న పెక్కుదుర్గములను వశపరచుకొని తానోజి సలహాపైని కాంటానదుర్గము తనస్వాధీనమునకై నాశించెను. తానోజీ నిశీత సమయమున మవాలీదండులో కాంటానదుర్గము పైదండెత్తెను. కావలినున్న ముసల్మాను సైనికులు అచ్చటవు

నొంది దుర్గమును విడచి నలుదిశలు నదృశ్యులైరి. దీనినేచరిత్ర కారులు సింహగడ దుర్గమను పేరునిడిరి. బహుమానముగా శివాజి తానోజీని యీనూతనదుర్గమున కధిపదిజేసెను. తనజాగీరుని బాగుగ వృద్ధిచేసి స్వతంత్రహిందూరాజ్యస్థాపనమునకై యువ్విళ్లూరుచుండెను. తన సదుద్దేశమునకు పెక్కు ఆటంకములుండునని అతడు బాగుగ నెరుంగును. అందుచేత, సైన్యదళమును, అశ్వదళమును బలపరచుటకు శక్తివంచన లేకుండ పాటుబడయత్నించెను. సమయానుకూలముగా నూతనదుర్గముల, నిర్భేద్యమయిన గోపురముల స్వాధీనమునకై నిరంతరకృషి సల్పుచుండెను.

సాదుతుకారామ్‌నుండి రామదాసుని సుగుణసంపత్తిని వినినప్పటినుండియును శివాజి ఆమహనీయుని సందర్శించుటకు ఆందోళచిత్తుడైయుండెను. సమర్థరామదాసప్పటికి పచల యనెడు గ్రామములో మతప్రచారము సలుపుచుండెను. ఈవార్తను వినినంతనే ఆధర్మవేత్తను చూచుటకుగాను ఒక జాబును వ్రాసెను. రాయభారి తెచ్చినజాబునకు సామర్థుడీజాబును వ్రాసెను. ,,వర్తమానమున భారతదేశమందు ధర్మసందేశ వ్యాపనమునకై యేనరపతియు నాతురత చూపించుటలేదు. జనులందరు ధర్మరక్షణముపట్ల విముఖులయిన కాలములో

ధర్మ సంస్థాపనమునకు మీరు పాటుబడుచున్నారని నాకు తెలియవచ్చు చున్నది. సాధుపుంగవులను, ధర్మసంస్థాపకులను గౌరవించి, దుర్జనులను హతమార్చి మీరుధన్యులయ్యెదరు గాక! మీరు కీర్తివంతులు; మీమహాత్త్యమునువిని వంతసించి యీరోజున సేనవేలమంది మీకు ఆశ్రియులైరి. ప్రతిమనుజుడు వానికర్తవ్యమును జాగరూకతతో నిర్వర్తించుటకు మీరుసహాయపడవలెను. రాజనీతి నభ్యశించుట బహుకష్టతరమైన పని. కార్యభారము వహించిన మీరు గర్వాంధకారులుగా ప్రవర్తింపగూడదు. ఇహసంపదలకులోనై మీరు సాధారణముగా ప్రభువులకుండెడుఅతిశయమునకు వశులుకాకుండ కాపాడుకొనవలెను. ఎల్లప్పుడు సమ్రితభావము కలిగి మీరు రాచకార్యములను బాగుగనిర్వహించుచుండుడు. తెలివైన మంత్రులసలహాను పెడచెవిని బెట్టకుము సైన్యాధిపతి, అమాత్యుడు, సత్పురుషులు సఖ్యతకై పాటుబడుట ప్రధాన కర్తవ్యమని భావించునట్లు మీరుబోధచేయుచుండవలెను. సఖ్యతకంటెమించిన బలములేదు. ఇదిలేకపోవుటచేతనే హిందువుల వీర్యబలము అన్యమార్గములలో ప్రవహించిరూపుమాసెను. కాబట్టి సఖ్యతసంపాదనముపైననే తిరిగి ధర్మరాజ్యము స్థాపింపవలసియున్నది. ప్రజలను సంతోషపరచుట రాజులఅపరిహార్యమైన కర్తవ్యము. ఇదివేదవాక్యముగా పరిగణించి నద్దానినిమీరెల్ల

ప్పుడును మనమునందిడుకొనవలసియున్నది. రాజ్యపాలనము పేరిట మీరుదుర్నీతికెన్నడును తావివ్వకూడదు. మతరక్షణము, సత్యాన్వేషణము మీవిధులలో ప్రధానములైనవి. మరి యొకమాట. క్రోధము మున్నగు శత్రువులను చెంతజేరనీయకుము. నేనువ్రాసినదంతయును మీరుబాగుగ యోచించి దానిసారమును హృదయమందిడుకొనుము. నేనువ్రాసినప్రకారముగ మీరునడచుకొనిన మీకుతప్పక జయము కలుగును. శ్రీరామచంద్రునికృపవలన మీయభీష్టము నెరవేరునుగాక!" యని రామదాసు ప్రత్యుత్తర మిచ్చెను.

సమర్థుని జాబుచేరినతరువాత శివాజి చంచలహృదయుడై వానిని త్వరలో జూచుచుటకు వాంఛించుచుండెను. అనుచరులతో కూడి శివాజి పచల గ్రామముఖుడై వెళ్లెను. రామదాసు విరామములేక నానాస్థలములలో సంచారముచేయుచు ధర్మప్రచారము గావించుచుండెను. కొన్నివేళలయందు అతడు గిరిగుహాలలో, నిర్జనకాంతారములో ధ్యాననిమగ్నుడై యుండెడివాడు. కావున శివాజి ఆతని పవిత్రస్వరూపమును దర్శింపలేకపోయెను. సమర్థుడుండెడిప్రదేశమును స్పష్టముగా చెప్పలేకపోయిరి. మహారాష్ట్రకేసరి చింతాక్రాంతుడై గృహోన్ముఖుడయ్యెను. సుమారు పండ్రెండు సారులు కార్యసిద్ధిని పొందలేక

పోయినను, శివాజి నిరాశజెందలేదు. తరువాత సమర్థుని దర్శించువరకు అన్నపానాదులను గ్రహింపనని ఆతడు ప్రతిజ్ఞబూనెను. ఈ ప్రతిజ్ఞచే కలుగు ఆవేశముతో నాతడా మహాపురుషుని వెదక మొదలిడెను.

ఆకలిచేతను, దాహముచేతను అలసి సొలసినను సమర్థుని దర్శనలాభము శివాజికి లభింపలేదు. శిష్యుని ఆందోళనమునకై ఆమహాపురుషుడు కడుదుఃఖితుడయ్యెను. ఏమిచేయుటకును తోచక ద్వారపక్కను అతడు పడియుండగా, నిర్జన కాంతారములో నుండగా వానిరాక కాతడెదురు చూచుచున్నాడని సమర్థుని శిష్యులలోనొకడు శివాజితో జెప్పెను. శ్రీ గురువుగారి సందర్శన లాభమునకు ఆతడు అధికోత్సాహముతో బయలుదేరెను. సమర్థునిజేరి శివాజి పాదాక్రాంతుడై తన జీవితము ధన్యతగాంచెనని యూహించెను. తదేకధ్యానములోనున్న శిష్యునకు రామదాసు దీవించి దీక్షను ప్రసాదించెను, దీక్షనుపొందినందులకు సంతోషాంతరంగభరితుడై ఆతడు తనరాజ్యమునుజేరెను. గురువుగారి సందర్శనానంతరము శివాజి కార్యోత్సాహము ద్విగుణీకృతమయ్యెను. దీక్షానుసారమతడు మిక్కిలి నిపుణతతోను, నిర్భరతతోను రాజ్యపాలనము జేయును. వానియనుచరులలో పెక్కుమంది సమర్థుని శిష్యులై

రి. వానిసుబేదారుడైన పారోజీపంతుగారి సోదరి తొలూకు ఇద్దరు బిడ్డలున్న ఆపుణ్యమూర్తి యాధీనములో నుంచబడిరి. జ్యేష్ఠపుత్రుడు అంబాదాసనే నామమును బడసి గురువుగారికి శుశ్రూష నధికశ్రద్ధాభక్తులతో జేయుచుండెను. ఇతడేలోకవిఖ్యాతిబడసిన దాసభోధయనుదాని గ్రంధకర్త.

సమర్ధుడఖిలభారత దేశసంచారమును సలిపియుండుటను జేసి దేశపరిస్థితులు అనుభవపూర్వకముగా నెరుంగును. దేశమందు అత్యాచారములను, దుర్మార్గమును రూపుమాపుటకు కంకణబద్ధుడై కర్మక్షేత్రమందు ప్రవేశించెను. ఈ తేజోమూర్తి సందేశము మహారాష్ట్రజాతి నవీనోత్సాహాపూరితులుగా జేసెను. సమర్ధుని ఉదారభావములు, ప్రశంసనీయమగు సామ్యవాదము అందరి దృష్టిని ఆకరిషించుచుండెడిది.

మునల్మాను ప్రభుత్వ ప్రణాళికను ఆతడు ఖండించుచున్నను, మహమ్మదీయమతమును ఎన్నడును దిరశించుటలేదు. అవసానదశలో నాతడు సజ్జనగడములో నివశించుచుండెను. అచ్చట దుర్గములో హిందువుల సమాధికిదగ్గరగా మునల్మానుల సమాధి కూడ నుండెను. మునల్మానుల సమాధిని అగౌరవములేకుండా బాగుగ కాపాడుచుండెను.

రామదాసుని బోధనలవలన శివాజియు, వానిమిత్రులును నూతన న తేజస్సుతో విరాజిల్లుచుండిరి. ఈ ధర్మపరాయణులు పరస్పరానురాగమును కలిగియుండుట రాజనీతిశాస్త్రములో నపూర్వసంఘటనము. మిత్రులు సంపదలోను, దుఃఖములోను శివాజీతోడునీడవలె యుండెడివారు. ధర్మరాజ్యమును సంస్థాపించుటలోనుండు ప్రయాసములకన్నిటికి సిద్ధమై, వానిమిత్రులు ఆపవిత్రకార్యసిద్ధికై తమతమ ప్రాణముల నర్పించిరి. రామదాసుని అలౌకిక చరిత్ర మహాత్యమువలన అనేకులు శివాజి నాయకత్వము నంగీకరించిరి. శివాజి ఆగ్రహచిత్తుడగు హేతువున, ఆధర్మశీలుడు మరాటా ప్రభువునకు యుచిత సలహాలనిచ్చుచుండెడివాడు. నిరంతరసంచారమునకు అలవడిన సన్యాసి ఎప్పుడు నొకేచోటనుండడు. అందులకే శివాజివానికి అప్పుడప్పుడు జాబులను వ్రాయుటకలదు. ధర్మరాజ్య సంస్థాపనమేవాని ప్రధానకర్తవ్యమని చెప్పి, అందరిని యేకముఖులనుజేసి, మతవివక్షత లేక ప్రతిసంఘాశ్రయములను, సాంప్రదాయములను రక్షింపుచుండుమని రామదాసు మహారాష్ట్రవీరపుంగవునితో బలుకును. ఆతడు నిర్విఘ్నముగా గురువుని యాజ్ఞలను పాలించుచుండును. వానిరాజ్యములో హిందువులు, మహమ్మదీయులు సమానహక్కులను కలిగి సుఖజీవనము గడుపుచుండిరి. ఈ మహారాష్ట్రవీరుని ఔదార్యబుద్ధిచేతను, చారిత్రమహాత్యచేతను అనేకమం

రి. ముసల్మానులు షాన్సైనిక దళములోఁ జేరిరి. సైనికులలో వి
శ్వాసఘాతకులు లేకుండుట అన్నిటికంటె ఆశ్చర్యమైనది. శి
వాజి గురువాక్యరత్నములను ఎడతెగని శ్రద్ధాభక్తులతో నాచ
రించి రాజ్యమును సంరక్షించుకొనుచు, దానినివృద్ధిజేయ య
త్నించెను; సజ్జనగడములో నొకమఠమును గురునిపేరిట స్థా
పించెను. సమర్థుడా మఠములోను ప్రవేశించి తన ధర్మమతప్ర
చారమును సాగింపమొదలిడెను. రాగభోగములకు కొంత జా
గీరునిచ్చి మఠముయొక్క భాగ్యోన్నతికై శివాజి మార్గమేర్ప
రచెను. మహారాష్ట్రరాజునకు గురువైనను, రామదాసు విష
యలోలుడు కాకుండ అనుదినమును బిక్షముచేసి తన ఆహార
మును సంపాదించుకొనుచుండును. ఒకనాడంతట రాయగడ
దుర్గమునుండి సర్వజన పూజ్యుడైన తన గురువు గృహాగృహ
మునకు వెళ్లి భిక్షచేసుకొనుచుండుటను కన్నులారజూచి శివా
జి ఆశ్చర్యవు నొందెను. మఠమున కిచ్చిన జాగీరుయొక్క ఆ
దాయము గురువుగారి పోషణమునకై చాలదేమోయని ఆత
డు సందేహించెను. దుర్గశిఖరమునుండి తటాలున దిగి వ్యా
కులహృదయముతో యేమేమో ఆలోచించుచు గురుసందర్శన
మునుపొంది వాని పాదపద్మములపైబడి యిట్లునివేదించెను: "ప్ర
భువా, మీకు కొరంత యేమి. మీదాసుడు చెంతనుండగా మీ
రు భిక్షకులుగా నుండుట సహించుట కష్టము. మీపోషణార్థమై

కావలసిన దంతయును తెమ్మని నన్ను ఆజ్ఞాపించుటకు బదులుగా మీరు బిక్షుకులుగా నుండుట నే నెట్లు సహింపగలను!" "వత్సా! నేనుసన్యాసిని. బిక్షమడుగుట సన్యాసికి నిందనీయము కాద"ని మందహాసముతో రామదాసు బలికెను. ఈజవాబు శివాజికి తృప్తి కలుగ జేయలేదు. గురుసమేతముగా నాతడు దుర్గమును ప్రవేశించెను. అర్ఘ్యపానములచే వానిని గౌరవించి కొంతతడవు గురువు సెలవు గైకొని ఆతడు లోనికిం జనెను. చిన్న కాగితము ను తిరిగివచ్చిన తరువాత శివాజివానిచేతిలో బెట్టెను. రామదాసు నద్దానిని బిగ్గరగా చదువనారంభించెను. ఆతడు తన రాజ్యమంతయును గురువుని హస్తము జేసెనని దానిలో వ్రాయబడి యుండుటను చుట్టునున్న వారలు విని కడువిస్మయులైరి. వానిపత్రమును చదివి సాధుపుంగవుడు కడు చింతిల్లి, "వత్సా శివాజీ! నీవేమి జేసితివో నెరుంగుదువా? రాజ్యైశ్వర్యములతో నాకు పని లేదు. నేను విపత్తుసంకలితమైన రాజ్యము నెట్లు పరిపాలింపగలుగుదు?"నని ఆతడు బదులు పలికెను. మాటతడబడుచు "ప్రభువా! యీనాటినుండి మీబిక్షవృత్తి నిమాని రాజ్యపాలనమున కరుంగుడు. తమపాద సేవచేయుట కనుజ్ఞనొసంగి నన్ను కృతార్థుని జేయు"మని శివాజి వేడుకొనెను.

"మంచిది, మంచిది. నీదానమును నేను పరిగ్రహించు

చున్నాను. ఈరోజునుండియు నీరాజ్యము నీదికాదు. అదికేవలము భగవంతునిది. నీవునా ప్రతినిధిగానుండి యీధర్మరాజ్యమును సంరక్షించుచు కాపాడుచుండుమని నేనుశాసించుచున్నాను. ఈ క్షణమునుండియును స్వార్థబుద్ధిని విడచి, ఫలాపేక్ష లేకుండా పనిచేయుచుండవలె''నని రామదాసు చిరునగవుతో నాజ్ఞాపించెను. తరువాత అతడు నిలుచుండి తనవుత్తరీయమునుండి ఒకముక్కనుచించి, "ఈనాటినుండియును దీనిని నీవు గౌరీపతాకముగా భావింపుచుండుము. మీరందరు గౌరీపతాకము నెండజేరి భగవానునిపేరిట, దేశముపేరిట దీక్షతో సన్యాసి ధర్మములను పునరుద్ధరింపవలె''నని తిరిగినొక్కి వక్కాణించెను. శిష్యుడైన శివాజి గురువుని తెలిసికొని సంతోషముతో సమ్మతించెను. మహారాష్ట్రనాయకులు గురుశిష్యుల మహాత్యమును చూచి అచ్చెరవునొంది కృతార్థులైనట్లు భావించిరి. దేశోన్నతి కొరకును, మానవకళ్యాణము కొరకును తమప్రాణమును సమర్పింప అందరు సుద్యుక్తులైరి. తనఅనుచరుల సహాయముచే శివాజి గురువుగారి అజ్ఞానుసారము రాజ్యపాలనమునకై గడంగెను. గురువుగారువెళ్లు సమయమున వినయపూర్వకముగా "ప్రభువా! మీపోషనార్థమై జాగీరును ప్రత్యేకించి యుంచుకొనవలసియున్న''దని శివాజిప్రార్థించెను. "మంచిది. మహారాష్ట్రభూమి యింకనేభూములు ముసల్మానులఆధీనములో నున్నవో అవి నాకి

వ్యాపితో"నని ప్రశాంతదృష్టితో రామదాసు బలికెను. కుశలబుద్ధి గలవాడు కావున శిష్యుడు గురువుగారి భావప్రవాహంబును గోచరింపగలిగెను.

# తొమ్మిదవ అధ్యాయము.

## గురు శిష్యులు.

సన్న్యాసి గురువున్ను, క్షత్రియ శిష్యుడున్ను యేకముఖులై తమప్రయత్నములను కేంద్రీకరించి ధర్మప్రియమగు స్వతంత్రహిందూరాజ్యమునకై పాటుబడసాగిరి. శివాజి కష్టతరమైన మార్గములో ముందంజ వేయుటకెన్నడును వెనుదీయలేదు. దృఢసంకల్పుడగుకారణమున తన విధులనెన్నడును శివాజి మరువలేదు. ఆయన కార్యతత్పరత, కర్తవ్యదీక్ష శిష్యుల మనంబులను రంజింపజేసెను. నిరంతరము యుద్ధరంగములో పని చేయువాడు కావున ఆతడు గురువుగారిని తరచుగా చూడలేకుండెను. అప్పటికిన్ని గురువు నాజ్ఞలేనిదే యేకార్యము చేయుటకు నాతడు సమకట్టడు. శిష్యుని యుత్సాహబలమున రాజ్యపాలనములో నత్యంత జోక్యము కలిగించుకొనినను, దేశసంచారమును గావించుట రామదాసు మానలేదు. వారియుత్కృష్టపరిచారమువలన అడవి జాతులు, అనాగరికులు సజ్జనుల కుండెడు సద్గుణరాశిచే విరాజిల్లుచుండెడివారు. పారోజీపంతుగారి సోదరి తన యిద్దరిబిడ్డలను భక్తుడైన రామదాసుని పా

స్తగతుని జేసెను. ఆమె జ్యేష్ఠపుత్రుడు సన్యాసాశ్రమునుబూని కళ్యాణస్వామియను పేరుచే విరాజిల్లుచు ధర్మప్రచారమును చేయనారంభించెను. రామదాసుని బోధనలను పద్యగద్యములలో దాసబోధినియను గ్రంథములో నాతడు వ్రాసెను.

సమర్థుడు ధర్మప్రచారార్థము దేశసంచారమును సలుపుచునే యుండెను. తల్లిగారి అస్వస్థతను విని ఆతడీ సమయమున స్వగ్రామమునకు వెళ్లెను. అతడు అంత్యదశలో దగ్గరనే యుండి భగవన్నామ స్మరణలాభమును ఆమెకు ప్రసాదించును. రామదాసుని బాల్యపరిచయుడైన శ్రేష్ఠుడు సయితము కాలగతినొందెను. సహాయులైయున్న మిత్రుల పరివారమును తోడ్కొని సజ్జనగడమును జేరి సర్వమును శివాజికి తెలియపరచెను. ఈధార్మికపరివార పోషణార్థమై మూడు గ్రామములనిచ్చి వంశపరంపరంగా ననుభవించుటకు శివాజి వారలకు సర్వహక్కులనిచ్చెను.

జనులమధ్యను మహాత్ములు ఘనకార్యములను చేయుచున్నను వారల తాత్వికశక్తి నెవరును తెలిసికొనలేరు. కొన్ని సమయములయందు పిరికిపందలు సయితము ఉత్సాహాపూరితులై యితరుల ప్రోత్సాహమున జనులకు లాభించు కార్యములను చే

యుట కలదు. కాని వారుచేసెడు కార్యములు నీటిబుంగల వంటివి. మహాపురుషులకును, సామాన్యులకును తారతమ్య మిచ్చటనే కలదు. ఆతడు నిరభిమానియని చెప్పుటకు రామ దాసుని జీవితములో నొకదృష్టాంత మున్నది. ఈతడొకనాడు శిష్యసమేతముగా సజ్జనగడమునకు పయనమగుచుండగా దా రిలో వారలు అలసటజెంది తృష్ణచే బాధపడుచుండిరి. బాలక శిష్యులు ఆకలిబాధకు నోర్వలేకుండ యుండినప్పుడు రామదా సు చేరువ పొలములోనికి బోయి జొన్నపొత్తులను తెమ్మని ఒకదృఢకాయుని ఆజ్ఞాపించెను. జొన్నపొత్తులను శిష్యులు భుజించుచుండగా పొలముకాపరి దవ్వున నాయకునివద్దకువెళ్లి పట్టరానికోపముతో నానావిధముల నిందజేయుచు వానినిగట్టి గా కొట్టనారంభించెను. రామదాసు మూరుమాటాడక పొల ముకాపరి వచించిన దుర్భాలను శాంతచిత్తముతో భరించెను. దీనినంతయును జూచి శిష్యులు ఆగ్రహాము జెంది క్షేత్రపతికి బ లప్రయోగము చేయుటకు సిద్ధముకాగానే వారల నందరిని శాంతపరచి అతడు తనధార్మికబుద్ధిని వ్యక్తపరచెను. గురువు గారిఆజ్ఞను వారలు సిరసావహించి దుర్మార్గబుద్ధిని మరల్చుకొ నిరి. సజ్జనగడముచేరి స్నానమాచరించిన పిదప శుభ్రముగా తుడుచుకొనునప్పుడు శరీరముపైనున్న గాయమ్ములెట్లుకలిగినవ ని మహారాష్ట్రవీరుడడుగగా దానివృత్తాంతమంతయును శిష్యు

డోతడు నివేదించెను. పొలము కాపరిని గొని తెచ్చుటకు తక్ష ణమే కొందరిసైనికభటులు గుర్రముపైనెక్కి ప్రయాణ మ య్యిరి. శివాజి మహారాజు స్వయముగా స్వామి సేవను జే యుటను పొలముకాపరి చూచి భయకంపితుడై పశ్చాత్తాప హృదయుడయ్యెను. భక్తుడు రామదాసు బాధచేతను, విచా రముచేతను స్రుక్కియున్న క్షేత్రపతినిజూచి చాలావిచారించి వానిని బంధ విముక్తి జేయుమని భటుల నాజ్ఞాపించెను. విడు దలైన వెంటనే రుషిసత్తముని చరణద్వయమును సిరముపై నిడుకొని క్షమింపుమని దోషి వేడెను. దోషిగా పరిగణింపబడిన వానిని ఆతడు భూమినుండి లేవనెత్తి, గాఢానురాగముతో నా లింగనముచేసి, "మీపొలమందు అపరిమితముగా సస్యము ము న్ముందుకు పండను. భటుల సహాయముచే నీవు నీగృహాము ను చేరుకొమ్మ"ని స్వామివారు వాని నంపివేసిరి. గురువుగారి విచారణ ప్రణాళికను జూచి రాజుగారు స్తంభీభూతులైరి. ఇ టువంటి ధర్మశీలుడు తనకు గురువైనందుకు తన్నుదాను పొగ డుకొనుచు ధన్యుడయ్యెనని రాజుగారు భావింపమొదలిడిరి.

మానవుని ప్రాపంచిక నడవడికలను సరిగా బోధచేసి కొనుట కష్టతరమైనపని. కొన్ని వేళలయందు విచిత్రభావములు, యూహలు మనమనస్సునకు గోచరించును. అట్టి భావోద్రేక

మునకు కారణములను తెలిసికొనుట అసంభవము. సర్వసాధారణముగా మనుజులు భౌతికవిషయములలో నాలోచన పరులైయుందురు; వారలు పాటుబడిన మార్గములు ఒకప్పుడు అపరిచమైన నవీన భావప్రవాహముచే తుడుచుకొనబడి మనస్సు నాందోళనములో నీదులాడు చుండును. ఏది మంచి మార్గమో, ఏదిచెడుమార్గమో తెలిసికొనజాలక బాధపడుచున్న వారలలో కొలదిమంది మాత్రమేతమతమ మనస్సును దిట్టపరచుకొని సరియైనరీతిని జీవనయాత్ర గడుపగలుగుదురు. పూర్వజన్మార్జిత ఫలముచేతనో, లేక, సద్గురువు సాంగత్య లాభము కలుగుట చేతనో చిత్తవృత్తిని వశపరచుకొని, నిగ్రహించి మానవకళ్యాణమునకు వలయుచిత్తవృత్తి, నిష్ఠ, నిర్భరత శివాజికలిగియుండెను. ఐశ్వర్యము, పశుబలము వానినెన్నడును మోహాంధకారములో ముంచివేయలేదు. మనుజుడు పరిపూర్ణుడుకాడు; ప్రలోభములకులోనై వానిమనుష్యత్వమును స్థిరపరచుటలో నాశ్చర్యమేమున్నది? కాని ప్రాపంచిక చింతలు వానిని పీడించునప్పుడు, శివాజి స్థిరచిత్తుడై విషయవాంఛల ప్రభావము నణగద్రొక్కి ధర్మమార్గావలంబనమందే తనదృష్టినంతయును కేంద్రీకరించెను. ఈప్రయత్నములకే సాధనమార్గమని పెద్దలు యందురు. విషయవాంఛలు మనలను గమ్యస్థానమునకు దూరులుగాజేయ యత్నించు చుండును; ఐహిక భో

గముల ననుభవించుచున్నప్పుడు సైతము తాత్త్విక మార్గము నాశించుటయే నందరి ప్రధానకర్తవ్యమని హిందూమతము బోధ చేయుచున్నది. అన్నిధర్మముల సారాంశమిదియే. జీవనయాత్ర మర్మమును, విచిత్ర మార్పులుగల ప్రకృతి రహస్యము నెరిగినవాడే యింద్రియ నిగ్రహణమును పొందగలుగును. రాజ్యపాలనములో మునింగి రాచకార్యములలో నిమగ్నుడై యున్న రాజరుషియొక్క మనస్సు అప్పుడప్పుడు చంచలత్వము నొందుచుండును. గురువుగారి బోధనలు తప్పుదారులు తొక్కకుండ శిష్యుని కాపాడుచుండును. క్రింద నుదహరించిన విషయము శిష్యుని కళ్యాణముకొరకును, గర్వమును తొలగించుటకు నాతడెంతదూరము పాటుబడెనో చెప్పును.

•

అప్పటికి సమానగడములో నొక దుర్గము నిర్మితమగుచుండెను. దుర్గనిర్మాణమునకు వందల కొలంది మనుజులు సమావేశమగుట శివాజి జూచెను. ఈపనివాండ్రనుజూచి వేల కొలంది బీదలకు ఆహారమును కల్పించుటకు తనకవకాశముకలిగెనని సంతోషించును. గర్వముతోను, అహంకారముతో నాతడు యుప్పొంగుచుండెను. తనశక్తిసామర్థ్యములకు శివాజి గర్వపడుచుండగా తనవెనుక నెవరో నడచుచున్నట్లు యూహించెను. అతడు వెనుకకుతిరిగిచూడగా సమర్థుడువచ్చు

చుండుటను గాంచెను. భక్తితో నట్టివేళ గురువుగారి రాక కు కారణమడిగెను. "వత్సా! వేలకొలదిమంది నవీన దుర్గని ర్మాణము కొరకు పాటుబడుచున్నారు. అద్దానిని చూచుటకే వచ్చితి"నని లలాటమందున్న చెమటను తుడుచుకొనుచు చిరు నగవుతో బలికెను. "అంతయును మీ అనుగ్రహాఫలితమే" అని మహారాష్ట్రుడు వినయముతో నుత్తరవిచ్చెను. గురువు దుర్గము లోనికి జొచ్చెను. వారలు దుర్గనిర్మాణమును వీక్షించు చుండగా రామదాసుని దృష్టి యొకరాయిపై ప్రసరించెను. అ ద్దానిని వెంటనే గొనితెమ్మని శిష్యున కాదేశమిచ్చెను. రా జాజ్ఞాను సారము రాయిగొనితేబడి గురువుని ముందటనుంచ బడెను. ఆయన నిలుచుండి రాతిని బద్దలుచేయుమని ఆజ్ఞాపించె ను. రాయి ముక్కలుగా జేసిన తరువాత దాని సూన్యగర్భము లో నీరును, అందులోనొక కప్ప నివశించుటను వారుగాంచిరి. ఈ అసంభవ ప్రకృతి వైచిత్ర్యమును జూచి అందరు నాశ్చర్య పడిరి. "వత్సా! నీమితిలేని శక్తిని చూచి నేను నిజముగా నా శ్చర్యపడుచున్నాను. ఎందులకనగా, యీ అసాధారణ కార్యదీక్ష నీలోనే నేనుచూచుచున్నాన"ని శిష్యునివంక జూచుచు గురు వుగారు బలికిరి. "ప్రభో! దీనివలన నాశక్తియేరూపముగా ప్ర కాశమైన"దని శివాజివిమూఢ చిత్తముతో నుడివెను. "నీవుతప్ప ప్రభువెవరున్నారని" రామదాసు ప్రశ్నించెను.

మహారాష్ట్రాధీపుడు అనుతప్తహృదయుఁడై క్షమింపుమని గురువుని వేడుకొనెను. "వత్సా! ఎన్నఁడును యితరులను పరిపాలించుచున్నావని గర్వింపకుము. ఏమహనీయుఁడు రాతిలో కప్పను పోషించుచున్నాఁడో వానిని నీవుసదా మనమునందిడుకొని గర్వాంధకారమునుండి విముక్తుఁడగుటకు ప్రయత్నించుచుండుము. "అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే" అనుగీతారహస్యమును ఎల్లవేళలయందు స్మరించుచుండుము" ని రామదాసు గంభీరస్వరముతో బలికెను. శిష్యులలోపములను బాగుగ నెరింగి, వానినన్నిటికిని వారలను క్షమించుచు, స్నేహపాశముచే వారలను లోబరచుకొని తాత్త్విక మార్గములలో బ్రవేశబెట్టి, వారలను మార్గదర్శకులుగా జేయుట మహాపురుషుల లక్షణము. శిష్యులకు సరియైన శిక్షణ యివ్వక, పేరుప్రతిష్ఠలకు పాటుబడుచున్న యీకాలపు గురువులు గురుశిష్యసంబంధమును వినాశము గావించుచున్నారు. హిందూమతము, హిందూసంఘము అందుచేతనే అతఃపతనమగుచున్నది. సర్వసంగపరిత్యాగి, బ్రహ్మజ్ఞాని సహాయములేనిదే యేమనుజుఁడుగాని, యేజాతిగాని ఉన్నతిస్థాన మాక్రమింపలేదు. ప్రస్తుతము బంగాళములో ననేక విధములైన సంస్కారాందోళనము జరుగుచున్నది. జాతీయజీవనాభివృద్ధి కొరకు నానావిధములైన కల్పనలు గోచరమగుచున్నవి. కాని భారతీ

జాతియొక్క ప్రాణతుల్యమైనట్టి ధర్మాదర్శ పారిశుద్ధ్యమును పొందుటకు ప్రయత్నములు గావింపబడుచున్నంత కాలము సరియైన దేశోన్నతి జరుగనేరదు. "ఓ నవీనభారతమా! నీకు నిజమైన విముక్తి కావలసిన గురుశక్తిని కేంద్రీకరించి నీవ్యవహారములను నడుపుకొనుము". భారతము తనపునరుద్ధరణమునకు ధర్మశీలుని నాయకత్వమును సంపాదించి వానియాజ్ఞానుసారము విశ్రవిరామము లేక పనిచేయుటకు సర్వసంగపరిత్యాగులు, ధర్మావలంబనముకొఱకు జీవితమును ధారపోసి, సనాతన ధర్మము నాచరించి దానిని కాపాడుటకు కంకణము కట్టుకొనినవారును, ఆ ధర్మము నితరులలో ప్రచారము చేయ నుద్యుక్తులైయున్నవారును శిష్యులుగా నుండవలెను. అట్టి అవకాశము కలిగినప్పుడే దేశము ఉన్నత స్థానమాక్రమింపగలదు.

# పదవ అధ్యాయము.

## శివాజితో బీజపూర్, మొగల్ సామ్రాజ్యాధిపతుల వైరము.

శివాజి స్వతంత్రహిందూ రాజ్య సంస్థాపనమునకు రెండు ఆటంకములను కనుగొనెను. ప్రబలపరాక్రమ వంతమైన మొగలాయిశక్తి, బీజపూరు రాజునివైరము వానిఎక్కుడు దూరాలోచనమును కలిగించుచుండెను. హిందూసామ్రాజ్య స్వాతంత్ర్యమును ఘంటాపథముగా చాటినను, ఆతడు మొగలాయీలతోను, బీజపూరుతోనట్టి వైరము లేకుండుటకు ప్రయత్నములను సాగించుచునేయుండెను. ఔరంగజేబు చక్రవర్తి బీజపూరు సంస్థానమును వశపరచుకొన నుద్దేశించుచున్నాడని తెలిసినప్పటినుండియు నాతడు వారలతో సఖ్యముచేసికొనుట అత్యావశ్యకమని తలంచి ఆకార్యసాఫల్యమునకు సర్వశక్తులను కేంద్రీకరించుచుండెను. మొగలాయి బీజపూరు సంస్థానాధిపతులు విరోధులుగా నుండుట నెరింగి మొగలాయి ప్రభువుతో చెలిమిచేసుకొనుటకాతడు ప్రయత్నముల నారంభించెను. కాని వానికోరిక సఫలీకృతము కాలేదు. ఆయాకారణమున బీ

బిజాపూరు పక్షమున చేరి మొగలాయి రాష్ట్ర విధ్వంసమునకై పాటుబడసాగెను. శివాజి సైన్యాధిపతియగు మేనాజి అహామ్మదు నగరమును ముట్టడించి వశీకృతము గావించు కొనెను. హిందూరాజ్య సంస్థాపకుడు జున్నారనే పట్టణమును ముట్టడించెను. మొగలాయి ప్రభువీ విచిత్ర ఆక్రమణమునకు సిద్ధముగా నుండియుండలేదు. ఔరంగజేబు చక్రవర్తి శివాజిపొగరు నణచుటకై నామరిఖాయను నాతని నాయకత్వము క్రింద నొక సైన్యదళమును బంపెను. ఈ నూతనముగా బంపబడిన మొగలాయిదండు శివాజి నెదుర్కొని వాని రాజ్యములో ప్రవేశింపగలిగెను. కాని మహారాష్ట్రరాజు ప్రత్యక్షముగా శత్రువునెదుర్కొనక గ్రామములలో ప్రవేశించి దోపిడీ సల్పుచు సంచారము చేయుచుండెను. ఇంతలో తన కుమారుడు రోగపీడితుడై యున్నాడని ఔరంగజేబు చక్రవర్తి ఆగ్రానగరమునకేగెను. బీజపూరు మొగలాయీలతో సంధిజేసుకొనెను. మొగలాయి బలమును భరించుట అసంభవమని యోచించి సంధికై శివాజి పన్నాగములను సలుపుచు వచ్చెను. రాజనీతి సంబంధమైన పరిస్థితులచే మొగలాయి చక్రవర్తి సరియైన యేర్పాటులను చేయలేకపోయినను మహారాష్ట్రాధిపతి సలహా నామోదించుటలేదు. మొగలాయీల శక్తికంతగా నాతడు భయపడకుండినను, బీజపూరు

నుండి సైన్యదళము వానినెదుర్కొనుట కేతెంచినదని వినినప్ప టినుండియు నాతడు సంకేత చిత్తుడయ్యెను. ఎట్లయినను శివా జినివధించిగాని, ఓడించిగాని బీజపూరునకు వానిని గొనితేవలెన ని అఫ్జలుఖాను యనునాతడు దృఢసంకల్పుడయ్యెను. తన కసి తీర్చుకొనుటకుగాను అఫ్జలుఖాను భవానీమందిరమును, అందు లోనున్న ప్రతిమలను ధ్వంసము చేసెను. ఈ వృత్తాంతమును విని నంతనే మహారాష్ట్ర సైన్యదళము బీజపూరు సైన్యదళముతో పోరాడుటకు సిద్ధపడెను. అఫ్జలుఖాను ప్రతాపగడమునుండి ప్రయాణమయి నగ్నముగ దారిలో హిందూమందిరముల విధ్వంస మును గావించుచు, బ్రాహ్మణుల నగౌరవపరుప మొదలిడెను. మహారాష్ట్రాధీశుడు అఫ్జలుఖానుని దౌర్జన్యమును వినినప్పటి నుండియు నాలోచనలో నిమగ్నుడయ్యెను. బీజపూరు సైన్యా ధిపతి శివాజిని చెరలోనుంప నుద్దేశించి రాయభారినిగా నొకని ని బంపెను. తానుకొంకణరాజ్యాధిపతిగా జేయబడుననియును, తన స్నేహితుని పుత్రుడగు హేతువున వానినిగౌరవించి బీజ పూరునకేతెంచిన తరువాత వైరమంతయును రూపుమాయు నని రాయభారి శివాజితో మనవిచేసెను. అఫ్జలుఖాను బంపి న దొంగమాటల నాతడు నమ్మడయ్యె. భయోత్పాతము కలుగజేయునట్టి యుద్ధమునకు బీజపూరు సైనికులు సిద్ధముగు చుండగా, వారలబలమును త్రుంచివేయుట కాతనికి సమర్థత

లేకుండెను. బీజపూరు సుల్తానుతో సంధిజేసికొనుట యనగా హిందూస్వతంత్ర రాజ్యస్థాపనాభిలాష నాతడు విసర్జించుకొనుట యన్ని యర్థము. శివాజి నానావిధములైన చింతలచే వ్యాకుల హృదయు డయ్యెను. బీజపూరునుండి యేతెంచిన రాయభారికి సరియైన ఉత్తరవు నాతడొసంగలేకుండెను. భవానీదేవి ప్రత్యక్షమై ఆఫ్జలఖాను నెదుర్కొనమని చెప్పి తనకార్యయత్నమును జేయుటలో కావలసినసహాయము నిచ్చుటకు సంసిద్ధురాలుగా నున్నట్లు వాగ్దానమును జేసెనని ఆతనికి స్వప్నమువచ్చెను. తత్తరబడి శివాజి నిద్రనుండి మేలుకువగాంచెను. రామదాసస్వామి వానినిజూచుటకు వేచియున్నాడని తెలిసి నప్పటినుండియు నాతడు నంతోషముచే నుప్పొంగు చుండెను. వెంటనే గురువుగారిని సందర్శించుటకు లేచి వానిచరణద్వయములపైబడి తన స్వప్నానస్థ నంతయు నాతనికి నివేదించెను. భవానీదేవి సాహాయము నాతడు తప్పక పొందునని రామదాసు శిష్యునితో జెప్పుచు ధైరమును విడక పాటుబడుట యావశ్యకమని నుడివెను. ఆఫ్జలఖానుని అంతర్గతమైన యుద్దేశమును జెప్పి, వానినుండి యెట్లుతప్పించుకొనవలెనో సలహాజెప్పి తన మనోభీష్టము నెరువేరుగాకయని ఆశీర్వాదించెను. కృష్ణాజీభాస్కరుడనే పేరుచే విరాజిల్లు రాయభారిని హిందూధర్మమును సంరక్షింపుమని వేడి, ఆఫ్జలఖానుని తలంపులను దెల్పుమని శివాజి కోరసాగె

ను. మహారాష్ట్రరాజుని ధర్మానురక్తినిజూచి రాయభారి ఆ
చ్చరవునొంది, బీజపూరు సైన్యాధిపతియొక్క కుటపన్నాగ
ముల నన్నిటిని రహస్యముగా వానితో జెప్పెను. బీజపూరు
సుల్తానుని సగౌరవాతిశయముల నందుకొని వానిస్నేహితునిగా
నుండుట కెట్టి సందేహముగాని యాటంకముగాని వానికి లేదని
ఆతడు రాయభారితో చెప్పుటలో నిరుపమాన నైపుణ్యతను
జూపెను. బీజపూరు సైన్యాధిపతితో కలియుటకు శివాజి సి
ద్ధపడుచుండెను. ఆతనిపన్నాగములు, యుద్దేశము శివాజి
కి తెలియునని ఖాన్‌సాహెబు యెరుగడు. అందుచేతనే మహా
రాష్ట్రాధిపునితో కలుసుకొనుటకుగాను బీజపూరు ప్రతినిధిగన
శిబిరములో సైనికదళములేకుండ నుండెను. తన శత్రువుని
చంపుటగాని, వానిని ఖైదీగా తీసికొనుటగాని వాని కసంభవ
ము కాదని ఖాన్‌సాహెబు యూహించెను. ప్రతాపగడమునన
కు సామీప్యమున ఒకస్థల మిరువురు నేర్పర్చుకొనిరి. శి
వాజి తన అథిది సత్కార్యములలో నెట్టిలోటుబాటులను
జూపలేదు. నిర్ణయించిన స్థలమునకు సరియైన కాలములో బీ
జపూరు. సైనికులు యేతెంచిరి. శివాజి తన సైనికదుస్తులను ధ
రించి యుద్ధమునకు తయారుగా నున్నవానివలె తగిన శస్త్ర
ములను తన సైనిక దుస్తుల మధ్యను దాచి ఖాన్‌సాహెబు నె
దుర్కొనెను. యుద్ధములో బాగుగా నారితేరిన యిద్దరు భ

టులు మాత్రమే వానితో నుండిరి. గురువుని, తల్లిగారిని సందర్శించి వారల నాశీర్వాదమును బడయునప్పుడు ఆతడు విజయుడగునని వారిద్దరును బలికిరి. సామర్థ్యులగు ఇద్దరు సైనిక భటులను తప్ప తక్కిన దళమంతయును దూరమునుంచి తన శత్రువుని కలసికొనుటకు ఖాన్‌సాహెబు మెల్లగా నడువనారంభించెను. మహారాష్ట్రధీరుని విలువగల దుస్తులనుజూచి నంతనే శత్రువునిలో నీర్ష్యాభావముదయించెను. సామాన్య జాగీరుదారుడుగా పరిగణింపబడుచున్న శివాజి దుస్తులను చూచినతోడనే ఆతడు కోపము నాపుకొనలేనందున వానితో నేతెంచినవారు ఆతడు శాంతముగా నుండయత్నింపవలయునని సలహానిచ్చిరి. త్వరలో నాతడు ఖాన్‌సాహెబు సామీప్యమును జేరి తన గౌరవమును యుచితరీతిగా జూపసాగెను. బీజపూరు ప్రతినిధి తన సింహాసనముపైనుండి లేచినిలచుండి శత్రువుని ప్రాణస్నేహితునివలె కౌగలించుకొని తన ఆలింగనమునుండి తప్పించుకొనుటకు వీలులేనట్లు గట్టిగా పట్టుకొనెను. ఈ ఆలింగనముయొక్క అర్థమును శివాజిపూర్తిగా గ్రహింపకమున్నే తనబీజపూరు శత్రువు కత్తినిదీసి ఒకప్రక్కను పొడచెను. మహారాష్ట్రుని లోహకవచముపై కత్తితగులుకొని క్రిందపడెను. కనురెప్పపాటులో నాతడు తనఎడమ చేతిలోనున్న పులిగోరునుదీసి దానితో ఖాన్‌సాహెబు విశాల ఉదరమును చీల్చివేసెను. బీజపూరు సై

న్యాధిపతి మొదలు నరకిన వృక్షమువలె నేలగూలెను. శివాజి తటాలున చేరువనున్న తన గుఱ్ఱము మీదనెక్కి నిమిషమాత్రములో తనసహచరులున్న చోటికి నదృశ్యుడయ్యెను. నేలగూలిన పిమ్మట కోపమును పట్టజాలక వాని శత్రువుని వెంటనే ఖైదిగాచేయుమని గద్గదస్వరముతో నాజ్ఞాపించెను. కాని మహారాష్ట్ర ధీరుని అనుచరులు ఆరితేరిన వారగుటంజేసి శత్రుసైన్యములో కొందరిని బంధించి, మరికొందరిని పోరాటములో నోడించి యజమానుడా స్థానమునుండి తప్పిపారిపోవుటకు మార్గమేర్పరిచిరి. ఆతడు రంగస్థానమునుండి గొంపోబడుచుండగా దారిమధ్యను సంభోజీ కాబాజీ యను నాతడు చచ్చుటకు సిద్ధముగానున్న ఖాన్ సాహెబు నెదర్కొని సిరచ్ఛేదనము గావించి దానిని మహారాష్ట్రచక్రవర్తికి బహుమానముగా దెచ్చి యిచ్చెను. వానిమరణానంతరమున తక్షణమే బీజపూరు సైన్యాధిపతియొక్క శిబిరమును స్వాధీనము చేసికొనమని శివాజి యుద్ధమునకు తయారుగా నుండమని సైనికులకాదేశమిచ్చెను. వానిఆజ్ఞననుసరించి మహారాష్ట్రభటులు ఆశిబిరము నాక్రమించుకొనిరి. సైన్యాధిపతియొక్క మరణమునకు కడుచింతిల్లుచు ఏమిచేయుటకును తోచక, శిబిరమును విడచి నలుదిశల పరుగిడి ప్రాణరక్షణమును జేసికొనిరి. మూడువేల ముసల్మాన్

సైనికులు వధింపబడిరి. శివాజిచే బీజపూరు శిబిరమునుండి అరువదియేడు యేనుగులు, నాల్గువేల అశ్వములు, పండ్రెండువేల లొట్టిపిట్టలు, రెండువేల బస్తాల విలువగల దుస్తులు, పదిలక్షల రూప్యములు, ఇంకా ననేకములైన అమూల్య వస్తువులు గొంపబడెను. ఇంతియేకాక ఖాన్ సాహెబు యిద్దరి కుమాళ్లు, మరికొంతరు భటులు ఖైదీలుగా వానిచే తీసికొనబడిరి. ఖైదీల పట్ల దయనుకలిగి మహారాష్ట్ర చక్రవర్తి వర్తింపుచుండెను. స్త్రీలను సన్మానముతో నాతడు విడచెను. యుద్ధములో గాయములు తగిలి విపరీతపు బాధపడుచున్న బీజపూరు భటులకు ముక్తహస్తముతో నాతడు దానము చేయును. బీజపూరు సైన్యదళమునకు నాయకులుగా నుండిన వారలకు గుర్రములు, బట్టలు మొదలగునవి శివాజి యిచ్చెను. మహారాష్ట్ర సైనికులకు సంతృప్తిగా బహుమతుల నాతడిచ్చెను. యుద్ధములో హతులైన వారల కుటుంబ పోషనార్థము తగిన వృత్తులను కల్పించెను.

రామదాసుని ఆజ్ఞానుసారము యుద్ధములో సంపూర్ణవిజయుడైనందులకు తనప్రియశిష్యుడు ముక్తహస్తములతో దానమొనర్పసాగెను. మహారాష్ట్రమందంతటను వాని ఉదారభావప్రవాహమును, గొప్పస్వభావమును కథలరూపముగా జాటని

డెను. ఈప్రకారముగా నాతనిఖ్యాతి సుప్రసిద్ధమగుచుండెను.

పదహారువందల అరవైనుండి, అరవైనాల్గవ సంవత్సరమువరకు విశ్రాంతము లేని యుద్ధము మొగలాయీలతోను, బీజపూరుతో నామహారాష్ట్ర చక్రవర్తి సలుపుచుండెను. నిరంతరసంగ్రామములో నిమగ్నుడై యుండుటం జేసి రాచకార్యములనంతగా జూచుటకాతనికివ్యవధి లేకుండెను. యుద్ధముచేయుకాలములో నారితేరిన మంత్రులపై జాగరూకతతో రాజ్యపాలనము చేయుభారముపడెను. తనమాతయగు జీజీభాయిగారి ఆదేశము ఉపదేశానుసారము మంత్రులు రాజ్యప్రణాళికను నడుపుచుండిరి. ఈసమయమున రాజకీయ వ్యవహారములతో రామదాసు జోక్యము కలుగజేసికొని పరిస్థితులను జాగ్రత్తగా పరీక్షింప అవసరముకలిగెను. ఈ సన్యాసి ఒక అసాధారణమైన రాజనీతిజ్ఞుడు. రాజ్యపరిపాలనము, పద్ధతుల ప్రణాళికను తయారు జేయుట వాని అసాధారణ నైపుణ్యతను వెల్లడిజేయుచున్నవి. రామదాసుని సలహాచే రాజ్యములోనుండు రాజకీయపరిస్థితులను, రాజ్యమునకు బయటనున్న శత్రువుల నటనమును అహర్నిశాదులు పరీక్షించుటకుగాను గూఢచారుల నాతడు నియమించెను. ఈ యేర్పాటువలన శివాజి రాజ్యపాలనమున కెక్కుడు లాభము చేకూరెను.

బీజపూరుతో కలిగిన యుద్ధములో మహారాష్ట్రచక్రవర్తి సంపూర్ణ విజయము గాంచి ప్రబలమైన పరాక్రమమునుజూపు కారణమున మొగలాయి చక్రవర్తియైన ఔరంగజేబు వానినిసాద త్వరలో నణగ ద్రొక్క యత్నింపసాగెను. అందుచేత తనసేనాధిపతియైన సయస్తఖానుని యుద్ధముచేయుటకుబంపెను. మహారాష్ట్రసైన్యము సయస్తఖానుని యెదుర్కొన లేక పోయిరి. ఆయన పునహా నగరమును, చాకనయను ప్రదేశములను స్వాధీనముచేసికొని వాని పరిపాలనమును ప్రారంభించెను. మొగలాయి బీజపూరు సైన్యదళముల నెదుర్కొని యుద్ధము చేయక, శివాజి గుప్తమార్గములను కనుగొని శత్రువులనోడించుటకు ప్రయత్నములను సలుప మొదలిడెను.

పునహాలో మహారాష్ట్ర చక్రవర్తియొక్క ప్రధాన దుర్గములో సయస్తఖాను నిశ్చింతగా నివసించుచుండెను. బాల్యములో లీలాప్రదేశముగా, తనపూర్వీకులకు పుణ్యభూమిగానున్న స్థలములు శత్రువుని యాధీనములో నుండుటంజూచినప్పుడెల్లను పొంగిపొరలుచున్న కోపావేశము నాపుకొనుట శివాజికి అసంభవము. అతడు అతికష్టముతో కసితీర్చుకొనుటకు సరియైన కాలమునకు నిరీక్షించు చుండెను. ఇట్లాతడు పరిపరివిధములుగా నాలోచించుచున్న సమయమున రామదాసు సమస్తఖాను

పైదండు వెడలమని వానికిసలహా నిచ్చుచుండెను.

సయస్తఖాను ప్రసాదదుర్గములో నిశ్చింతగా నివశించుచున్నాడనియు, వానిమీదకి తటాలున మహారాష్ట్ర సైన్య దశమును బంపిన మొగలాయి సైన్యాధిపతి సులభముగా నోడిపోవుననియు గూఢచారులనుండి రామదాసు తెలిసికొనెను. గురువుగారి ఆజ్ఞనాతడు శిరసావహించి మొగలాయి సైన్యమును పునహానుండి తరిమి తన దుర్గమును స్వాధీనము చేసుకొనుటకు శివాజి దృఢ సంకల్పుడయ్యెను. వెయ్యి సైనికులతోను, కొంతమంది ప్రాణమిత్రులతో నాతడు పునహానగర సామీప్యమును జేరెను.

రాత్రి సయస్తఖాను నిశ్చింత నిద్రించుచుండగా మహారాష్ట్రవీరుడు నాల్గువందల కాలిబలముతో శత్రునివాస స్థలమును చేరుకొనెను. ఆ భవనముయొక్క ప్రతిభాగముతో నాతనికి పరిచయముకలదు. అనుచరుల సహాయబలముచే సరియైన మార్గమును కనుగొని తన శత్రువు గాఢముగా నిద్రించుచున్న గదిలో ప్రవేశించెను. మొగలాయి సైన్యాధిపతిలేచి కండ్లు నలుపుకొనుచుండగా నేమియు నాలోచించుటకు వ్యవధి నివ్వక వానిని తనవాడియైన ఖడ్గముచే మహారాష్ట్రాధీపుడు నరకు

టలో వాని బొటనవ్రేలు తెగి క్రిందపడెను. భయముచే మొగలాయి సైన్యమప్పుడే మెలకువ గాంచెను. వాని కుమారుని, నలుభై సైన్యభటులను చంపిన తరువాత శివాజి తనస్వస్థలమును జేరెను. నిశారాత్రిసమయమున రహస్యముగా వచ్చి అతడు జూపిన నైపుణ్యతకు మొగలాయి భటులందరును ఆశ్చర్యపునొంది భయముచే గడగడ వణకసాగిరి. ఖాన్‌సాహేబు భగ్నహృదయుడై దాక్షిణాత్యమును విడచెను. వాని స్థానములో నాతని కుమారుడైన మొజీన్ యనునాతడు శాసనకర్తగా నియమింపబడెను. మంచి సమయమేతెంచినదని యూహించి ఐశ్వర్యముచే తులతూగుచున్న శురాటనగరమును శివాజి ముట్టడించెను. శురాట నగరమునకు పిరికిపందయైనవాడు శాసన కర్తయగు కారణమున పురజనులను శత్రువునికి వశముజేసి పురమునుండి పారిపోయెను. మొగలాయీల దౌర్జన్యము మహారాష్ట్రరాజునిలోకోపము, కసి మొదలగు దుష్టలక్షణములను పురికొల్పెను. దయగాని, దాక్షిణ్యముగాని లేక సురాట నగరమందంతట నాతడు దోపిడు మొదలుపెట్టెను. కోటి రూప్యములను, అమూల్యమైన రత్నములను దోపిడిలో సంపాదించి శివాజి స్వస్థలమును చేరుకొనెను.

పదహారు వందల అరవైనాల్గువ సంవత్సరమున జయసింగ

నువాడు శివాజి నెదుర్కొనెను. యువరాజైన మోజిమ్ విలాస పురుషుఁడు. మహారాష్ట్రుల నెదుర్కొని వారల నోడించు భాధ్యత జస్వంతసింగుపై విడచి ఆతఁడు నిశ్చింతగా మృగయావినోదములలో కాలము గడపుచుండెను. జస్వంతసింగు మహారాష్ట్రసైన్య విధ్వంసమునకు నానావిధముల ప్రయత్నించెను. కాని కార్యములేకపోయెను. శివాజి ఆగ్రహపూరితుఁడై అహమద్ నగరముపై దండు వెడలి దోపిడిమొదలిడెను. మొగలాయి చక్రవర్తి జస్వంతసింగు తగినవాడు కాడని గ్రహించి ఢిల్లీనగరమునకు తక్షణమే రమ్మని సందేశము నంపెను. మహారాష్ట్రాధిపతి జయసింగువంటి శత్రువునిచే నెదుర్కొన బడినందులకు చాలా ఆతురతగా నుండెను. మొట్టమొదట యుద్ధము నారంభించక, చుట్టునున్న చిన్న చిన్న జాగీరుదారులకు బహుమానముల నిచ్చి శివాజినోడించుటకు జయసింగు పాటుబడెను. మహారాష్ట్ర సైన్యములో ప్రధానులకు లంచమిచ్చి కూడను వశపరచుకొనుట కాతఁడు ప్రయత్నించెను. ఏలాగైతేనేమి, రెండుకక్షులును యుద్ధమును ప్రారంభించిరి. ఆతని పరాక్రమశక్తి మహారాష్ట్రసైన్యమును భయకంపితులుగా జేసెను. మొగలాయిదండు మహారాష్ట్రుల రాజ్యములో బ్రవేశించి అనేకగ్రామములలో దోపిడిచేసిరి. కొన్ని దుర్గములు సైత మాక్రమింపబడెను. సంధి జేసికొనుట యుక్తమని శివాజి జయసింగునకు సందేశము

నంపెను. యుద్ధములలో నారితేరిన మహారాష్ట్రరాజుని వంటి నిపుణుని పరాక్రమములో మొగలాయి ప్రతినిధికంతగా నమ్మకములేదు. యుద్ధములో కలుగు మరణములను, బాధలను, జనులకు కలుగు యిక్కటులను తొలగించుటకు గాను శివాజి సంధిచేసుకొనుటకు తయారు పడెను. మంచితరుణమే తెంచినది తలంచి ఔరంగజేబు చక్రవర్తి రాజనీతిని కనబరచెను. మహారాష్ట్రులు సంధిప్రయత్నములలో నున్నారని విని సంతోషించి మొగలాయి చక్రవర్తి శివాజిని ఆగ్రానగరమునకు రమ్మని వార్త బంపెను. మొగలాయీలకు వశమగుటగాని, వారల దర్బారునకేతెంచుటగాని ఆతడెన్నడు యిష్టపడడనునది సంధిషరతులలో నొకటి. ఔరంగజేబు కబురు వానిలో కొంతఆశను కలిగించెను. చక్రవర్తిగారి సభలో హాజరగుమని జయసింగు యనేకసారులు ఆతనికి కబురంపెను. ఆతడు మొగల్ దర్బారున కేతెంచిన ఔరంగజేబు దక్కను రాజ్యమునకు వానినధిపతిగా జేయుటయే గాక వానికి మాణిక్యములను అమూల్యమైన వజ్రములనిచ్చి ధన, కనక, వస్తువాహనములలో ముంచివేయుట కాతడు నిశ్చయించుకొని యున్నాడని జయసింగు శివాజితో చెప్పుచుండెను. దర్బారున కేతెంచినంతమాత్రమున వానికెట్టి అన్యాయము చేకూరదని వానితో మొగలాయి ప్రతినిధి వాగ్దానము చేయుచుండెను. వేరొకమార్గము లేదని

నిశ్చయము చేసుకొని, మహారాష్ట్రుల యోగక్షేమమును నెల కొల్పుటకు శివాజి శత్రువుల సలహా నంగీకరించెను. గురువైన రామదాసుని, తల్లియైన జీజీభాయిని, తదితర యోగ్యులను రాజ్యభారము వహింపుమని చెప్పి ఆతడు ఆగ్రానగరమునకు ప యనమయ్యెను. ఆగ్రానగర మేతెంచిన తోడనే, తానుభయప డుచున్నదే తటస్థించెను. మొగల్ కోర్టులో ఖైదీగా నాతడుం చబడెను. రాజనీతి పరిజ్ఞానములో ఔరంగజేబు, శివాజియు సరి సమానులు. తనముద్దుకొమారునితో సహా నాతడు మొగలాయి కోర్టును విడచెను. రెండు సంవత్సరముల కాలము సన్యాశి వేష మును వేసుకొని పుణ్యక్షేత్రముల నన్నిటిని సందర్శించి 1666 వత్సరములో శివాజి తన రాజ్యములో కాలిడెను.

మొగయాలచే తీసికొనబడిన రాజ్యమును స్వాధీనము చేసుకొనుట కాతడు ద్విగుణోత్సాహముతో పాటుబడెను. పు రందర దుర్గము వశముచేసుకొనబడెను. ఈ సమయమందు మొగలాయి సైన్యాధిపతియైన డిలీర్‌ఖానుకిన్ని యువరాజైన మోజిమ్‌కిన్ని విరోధముగా నుండెను. మొగలాయి సైన్యము లో రెండు కక్షలుండుటనుంజూచి శివాజి శూరతు నగరములో రెండవసారి దోపిడి మొదలిడెను. ఈమారు అదృష్టము వాని పై కరుణ జూపెను. ఆతడు చేయుచున్న యుద్ధమును జూచిజ

మొగలాయి సైన్యము భయపడుచుండెను. మొగలాయి సైన్యాధి పతులలో ప్రధానుడైన మహాబత్ ఖాను సైతము వానిచే నోడింపబడెను. 1671 సంవత్సరము మొదలుకొని 1675 సంవత్సరములలో నాతడు సామీప్యముననున్న బాగ్లానా, నాశిక, కొలహాపురము, కర్నాటకము మొదలుగాగల రాజ్యముల నాతడు వశపరచుకొనెను. అనేక సంవత్సరముల పరిశ్రమ వలన రామదాసుని జీవితాదర్శమైన స్వాతంత్ర హిందూరాజ్యము స్థాపనమయ్యెను.

# పదునొకండవ అధ్యాయము.

## శివాజి పట్టాభిషేక మహోత్సవము, ధర్మరాజ్య సంస్థాపనము, రామదాస స్వామి మరణము.

విశాలరాజ్యమును పరిపాలించుచున్నను, ధనకనకవస్తు వాహనములచే తులతూగుచున్నను, యుద్ధములలో నిరుపమానమైన నైపుణ్యతగల సైనికభటులాతని కొలువులోనున్నను శివాజి నింతవరకు జనులు రాజుగా పరిగ్రహించుటలేదు. ఆయాకారణమున రామదాసస్వామి వాని పట్టాభిషేక మహోత్సవమును జరుపు ఆవస్యకతను గుర్తించెను. తదనుగుణ్యాముగా నాసుభదినమునకు కావలసిన యేర్పాటులు జరుగుట ప్రారంభ మాయెను. వేదాధ్యయములో సంపూర్ణముగా నారితేరిన పండిత శిఖామణులు నానాదేశముల నుండియు గురువుగారిచే రప్పింపబడిరి. దేదీప్యమానమైన సంభ్రమముతో పట్టాభిషేక మహోత్సవము ఆరంభింపబడి జయప్రదముగా ము

గిపెను. బ్రాహ్మణోత్తములకును, సన్యాసులకును, బీదలకు నధిక ధనము దానము చేయబడెను. రామదాసుని జీవిత చరిత్ర అధికముగా పెరిగి పోవునను భయముచే నుత్సవ వివరముల నన్నిటిని మేము వర్ణింపలేకపోతిమి. గుడి మాత్రము బ్రాహ్మణుల దేశానుసార మాతడు మహారాష్ట్ర సింహాసనము పై నధిష్ఠింప బడెను. అనేక సంవత్సరముల పరిశ్రమవలన రామదాసుని జీవితాదర్శము సఫలీకృత మాయెను. శివాజి యథావిధిగా రాజ్య పరిపాలనము చేయుచుండుటను గాంచి, రాచపని వ్యవహారములతో నెట్టి సంబంధము లేకుండ చేసికొని రామదాసు మతప్రచారములో తన కాలమంతయును వినియోగించుచు వచ్చెను. మహారాష్ట్రములో నున్న జాతులన్నిటి మధ్యను సఖ్యత నేర్పరచి పోయిన యెడల మహారాష్ట్రము తన వ్యక్తిత్వమును నిలుపుకొని ముసల్మానులతో నున్న వైరములో నుత్తీర్ణులగుట అసంభవమని రామదాసెరుగును. వేలకొలది వర్ణములు, జాతులు గల హిందూసంఘములో సఖ్యత నేర్పరచుట అసాధ్యమైనను, స్వార్థ మెరుగని పరిశ్రమవలన యీసన్యాసి సంపూర్ణ విజయము గాంచెను. వాని పుస్తకములను చదువువారు వాని ఉదార మత సిద్ధాంతములను

తెలిసికొనుటయేగాక, విశాలమైన మహారాష్ట్రరాజ్యములో నెట్లు ఆతడు ధర్మ బీజములను నాటెనో స్పష్టముగా తెలిసికొన గలరు. మహారాష్ట్రాభ్యుదయమును గ్రహింపవలెనను వారీత డు జీవిత మంతయును ధర్మోన్నతికై చేసిన విశ్వప్రయత్నముల లో గాంచ గలుగుదురు. యుద్ధములు జరుగుచున్న కాలము లోను, రాజకీయ పరిస్థితులు వాయువేగముతో మారుచున్న కాలములోను రామదాసుని ప్రచారమెట్లు జనుల ధర్మ రక్ష ణమునకై తోడ్పడినదో పాఠకులు యూహింప గలుగుదురు. ధ ర్మచింత, ఆత్మగౌరవము మహారాష్ట్ర జాతులలో గట్టిగా నాటు కొనెను. శివాజి మహారాజు మరణించిన తొమ్మిది సంవత్సర ములలో మహారాష్ట్ర రాజ్యము పతనము గావింపబడినను, ఆజా తి కుండవలసిన లక్షణము లేవియును నశింపలేదు. మహారాష్ట్ర విధ్వంసము గావింపబడిన తరువాత గూడను జనులు తమ శ క్తిని జూప సాహసించిరి. భారత దేశమంతయును కూడ వారల శక్తిసామర్థ్యములకు లోబడవలసి వచ్చెను. ఈ వశీకర తమునకు వారల పశుబలము కారణముకాదు. రామదాసు నాటిన ధర్మ బీజమే జనుల ప్రధాన బలముగా పరిణమించె ను. శివాజీ మహారాజు 1680 సంవత్సరమున మరణించిన తరు వాత అసమర్థుడైన శంబోజీ చక్రవర్తి పదవి నలంకరించెను.

బలహీనుడు, ఐహికలోలుడు అగుటంజేసి రాజ్య పాలనము సరిగా జేయలేకుండెను. తండ్రిగారి కీర్తిని విధ్వంసము జేసికొని, లజ్జలేక మొగలాయి ప్రభుత్వమున కాతడు లోనయ్యెను. రామదాసీతనిని మంచి మార్గములో బెట్టుటకు చేసిన ప్రయత్నములన్ని విఫల మయ్యెను. వానికసూయత కలిగి రామదాసు సజ్జన నగరమునకు తిరిగి వచ్చెను. ఇచ్చటనే ఆతడు జీవిత కాలమంతయును గడపెను. అంత్యదశ సమీపించు చున్నదని యూహించి కఠిన తపస్సులో నిమగ్నుడయ్యెను. క్రమక్రమమున వాని దేహము శుష్కించ మొదలిడెను. ఆతని మరణము త్వరలో సమీపించుచున్నదని శిష్యులు తెలిసికొనిరి. వారందరును శ్రీ గురువుగారి సామీప్యమును జేరిరి. రాత్రింబవళ్లు భజన సలుప సాగిరి. భజన, ఉత్సవము జరుపుటకుగాను ప్రత్యేక యేర్పాటులు జేయుమని శిష్యుల నందరిని కోరెను. వాని ఆజ్ఞలు శిరసావహింపబడినవని వేరుగ నిక్కడ వ్రాయ నవసరము లేదు.

1682 సంవత్సరమున కృష్ణనవమినాడు సమర్థుడు బ్రహ్మముహూర్తమున లేచి శిష్యులను బిలిచెను. గురుశిష్యులు ధ్యానమారంభించిరి. ధ్యానము ముగిసిన తరువాత భజన ప్రారంభించిరి. భజనయైన పిమ్మటను కొంత తడవు విశ్రాంతిజెంది శి

ష్యుల ప్రోద్బలమున ప్రసాదమునాతడు పుచ్చుకొనెను. భో
జనానంతరమున రామదాసు వారల నందరిని తానున్న
స్థలమును విడిచి పొమ్మని ఆదేశమిచ్చి యోగాసనస్థులో
దేహత్యాగము గావించుకొనెదనని చెప్పెను. ఆమాటలను
వినినంతనే వారలు వ్యాకులహృదయులై తక్షణమే గురు
ని యాజ్ఞ మన్నించి దుఃఖావేశములో స్మృతి తప్పి పడిపోయిరి.
వారందరును బ్రహ్మజ్ఞానులనియు, వారికెట్టి క్లేశము దుఃఖము పనికి
రాదనియు, దుఃఖించుటలో వారేమియును వారి యవివేకమును గ్రహిం
గ్రహింపలేదని తెలియుచున్నదనియు రామదాసు బలికెను. తా
మదంతయు నెరుగుదురని శిష్యులలో నొకరు ప్రత్యుత్తర మి
చ్చెను. వారలకు సహాయ మిచ్చుటకు, సందేహములను దీర్చు
టకు, బోధచేయుటకు, వారల హృదయములు నాకర్షించుటకు
మున్ముందు నెవరు నుండరను తలంపు బాధించుచున్నదని శి
ష్యుడు దీనస్వరముతో నుడివెను. భక్తి శ్రద్ధలతో దాసబోధ
యను గ్రంథమును తరుచుగా చదువుచుండమని ఆతడు ధైర్య
ము చెప్పెను. ఈ మాటలను బలికి కండ్లు మూసుకొని యూర
కుండెను. కొంత తడవైన పిమ్మట బిగ్గరగా "హర, హరా" య
ని ఉచ్చరించి యిష్టదైవమైన శ్రీరామ నామమును స్మరణ చేసిన
తరువాత వాని వదన మండలమునుండి యొక యపూర్వకాంతి

ప్రకాశింప దొడంగెను. తన జీవితార్థమును నెరవేర్చి యిహ లోకమును విడచి పరలోకమున ప్రవేశించి పరబ్రహ్మములో నాఁతడు లీనమయ్యెను.

—

## పన్నెండవ అధ్యాయము.

---

రామదాస స్వామి గతించెను. వాని ప్రతిబింబమైన శివాజీ మహారాజు సైతము కాలగతి నొందెను. నూతనముగా స్థాపింపబడిన స్వతంత్ర హిందూ రాజ్యమునకు శంభోజీ పరిపాలకుడుగా నుండినను, త్రాగుడునుండి, ఐహిక లోలత్వమునుండి ఆతడు తప్పించుకొనలేకుండెను. తండ్రివలెనే ధైర్యవంతుడును, తేజస్సు గలవాడును, ఆశాపూరితుడునై యుండెను. మహారాష్ట్ర జాతి దుర్భాగ్యముచేత ఘోరవైరులగు మొగలాయి గూఢచారుల చేతిలో నాతడు కీల్బొమ్మవలె నుండెను. అందుచేతనే, కనోజీ దేశవాస్తవ్యుడైన కానుషయను బ్రాహ్మణుని సలహా చేత తన సవతితల్లియైన తారాభాయిని చెరసాలలో నుంచుట, బాలాజీ వంటి స్వార్థమెరుగని స్నేహితులను యేనుగుచే మట్టించుట తటస్థించెను. అతని దుర్బలత, విలాస బుద్ధి మహారాష్ట్ర రాజ్యము యొక్క అవినీతికి కారణ మయ్యెను. శివాజీ మరణానంతరమున, తాను ప్రతిష్ఠించిన రాజ్యమంతయును చిన్నభిన్నమై అనేక రాజ్యములుగా నేర్పడి మొగలాయీల వశమయ్యెను. మహారాష్ట్ర రాజ్య గౌరవ మిప్పు

డు పూర్వచారిత్ర మయ్యెను.

అయితే రామదాసుని సాధన విఫలమయ్యెనా? శివాజి మహారాజుని మహారాష్ట్ర రాజ్యము అధర్మ మార్గములపై నాధారపడియుండెనా? కాదు కాదు. అట్లు యూహించుటకు వీలు లేదు. అసూయతనే మూలాధారముగా జేసుకొని రామదాసె న్నడును మత ప్రచారమును గావించి యుండలేదు. మేచ్ఛులనుండి హిందూజాతిని తప్పించుటకుగాను ఆతడు శివాజికి గురువుగా నుండలేదు. ఒక మహాసత్యమును బోధచేయుటకుగాను అతడు ఆవిర్భూతు డయ్యెను. ఎద్దానికె మనుజు లందరును ప్రపంచమనే నాటకములో సహాన్ని శలు పాటుబడుచుందురో, ఆజన్మ హక్కును బోధచేయుటకును, స్వాతంత్ర్యమను దానియొక్క వాణిని వినిపించుటకు నాతడు జన్మించెను. ఈ అధికారమును హిందువులు, మహమ్మదీయులు, బౌద్ధులు, క్రైస్తవులు పొందుటకు సమాన హక్కులను కల్గియున్నారు. ఎప్పుడు అన్యాయము, అధర్మము కానబడి యాజన్మస్వాధికారమును రూపుమాపు జేయుచుండునో ఆసమయములయందు మానవుని ఆత్మ నిరోధించును. అట్టి కిష్ట పరిస్థితులలోనే మహాపురుషులు జన్మింతురు. లోకవిఖ్యాతి వహసిన సమర్ధ రామదాసు యీ తరగతికి జెందిన మహాపురుషుడని

వాని జీవితచారిత్ర్యము వలన తేటతెల్లమగును. మహారాష్ట్రి జాతి వాని నెన్నడును మరువలేదు. విదేశీయుల దుర్నీతిచేత దేశము భయముతోను, సంశయముతోను స్రుక్కుచుండెను. ఆత్మవిశ్వాసమును పోగొట్టుకొని అన్యదేశీయులకు పాదాక్రాంతులగుట జనుల దుర్గతిని సూచించును. మహారాష్ట్రి జాత్యౌన్నత్యమునకు విరుద్ధముగా నున్న పరిస్థితులలో పోరాటము సల్పుట రామదాసునికి అవసరమయ్యెను. నీతిరాహిత్యమగు ముసల్మాను దౌర్జన్యమును సహింపలేక హిందువులకు వారల పైని యుద్ధము చేయుమని బోధచేసెను. ముసల్మానుల మత ధర్మముల నెన్నడు నతడు నిందచేయలేదు. ఆకాలమందు అమలులో నున్న ధర్మముల యందాతనికి అమితమైన భక్తి, విశ్వాసములు గలవు. చైతన్యదేవుని తరువాత అన్ని ధర్మముల యందు సమభావము గల వాడీదేశమందుద్భవింపలేదు. అట్టి మహాపురుషుని సాధనము విఫలము కానేరదు.

ఇన్నిటికంటె మించినది, ఆతడు సూక్ష్మబుద్ధిగల న్యాయవాదియు, రాజకీయ వేత్తయు. జాత్యౌన్నత్యమునకును, పంచముల పురోవృద్ధికిన్ని విధివిరామము లేక పాటుబడెను. శూద్రత్వమును పోగొట్టి నానావృత్తులలోను వారలను ప్రవేశపెట్టెను. శివాజి మహారాజునకు రాజ్యపాలనములోను, న్యాయపద్ధతులను తయారు జేయుటలోను, దుర్గముల నిర్మాణము